# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -05 శనివారం 9-9-2023 పేజీలు -4. వెల రూ.2/-





## సలార్ విడుదల మరింత ఆలస్యం

9లో

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన చెన్నమనేని..

ఎమ్మెల్యేకు మంత్రి శుభాకాంక్షలు!



హైదరాబాద్: జనవాహిని వేముల వాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌ను కలిశారు. శుక్రవారం సాయ ం త్రం సచివాలంలో ఇరువురు నేతలు సమావేశమయ్యారు. వేములవాడ నియోజకవర్గంలోని అభివృద్ది పనులు, పెండింగ్ పనులు, అనుమతు లపై కాసేపు చర్చించారు. ఈ సందర్భం గా చెన్న మనేనికి మంత్రి కేటీఆర్ శు భాకాంక్షలు తెలిపారు.కాగా వేములవాడ ఎమ్మెల్యే టికెట్‌ను చల్మెడ లక్ష్మీనర్సింహ రావుకు కేటాయిం చడంతో చెన్నమనేని అలకబూనిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో చెన్నమనేని సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యవసాయ రంగ వ్యవహారాల ప్రధాన సలహాదారుగా నియమించారు. అంతేగాక ఇటీవలే చెన్నమనేని రమేష్ అమెరికా, దుబాయ్ దేశాల నుంచి రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాల ఏర్పాటు చేసుకుని తెలంగాణ వచ్చారు.ఈ క్రమంలో నేడు కేటీఆర్‌తో భేటీ అయి.. వేములవాడ నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, పెండింగ్ పనుల అనుమతులు, దేవాలయ అభివృద్ధి,

కలికోట సూరమ్మ చెరువు, మిగిలి వున్న ముంపు గ్రామాల సమస్యలు, ప్రధాన మైన రోడ్లు, బ్రిడ్జీల అనుమతులు మొదలగు వాటిపై చర్చించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహా దారులుగా నియమితులైన రమేష్‌కు కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపా రు .తనపై నమ్మకం ఉంచి గురుతరమైన బాధ్యత అప్పగించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఇందుకు సహకరించిన జిల్లా స్థానిక మంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు చెన్నమనేని ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పజెప్పిన ఈ బాధ్యతకు పూర్తిస్థాయి న్యాయం చేస్తానని చెప్పారు.

## రవీందర్ ఆత్మహత్య దురదృష్ణకరం

- హోంగార్డు వ్యవస్థలో నిత్య బానిసత్వం
- దీనికి ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత: కిషన్ రెడ్డి



మిగతా 2లో

## ఢిల్లీలో అడుగు పెట్టిన రిషి సునాక్..

- జీ20 శిఖరాగ్ర సదస్సు కోసం రిషి సునాక్
- కేంద్ర సహాయ మంత్రి అశ్వినీ కుమార్ చౌబే రిషి సునాక్‌కు ఘనస్వాగతం
- భారత్‌తో కలిసి పని చేస్తామని రిషి సునాక్



2లో

# నేటినుంచి జి-20 శిఖరాగ్ర సదస్సు

- ముస్తాబైన దేశ రాజధాని హస్తిన
- పలు దేశాల నేతల రాకతో హడావిడి
- భారీగా బందోబస్తు కల్పించిన ప్రభుత్వం

న్యూఢిల్లీ,సెప్టెంబర్8 **జనవాహిని**

రెండ్రోజుల పాటు జరిగే జి-20 శిఖరాగ్ర సమావేశాలకు భారతదేశం తొలిసారి ఆతిథ్యం ఇవ్వబోతోంది. ఇందుకోసం దేశ రాజదాని హస్తిన ముస్తాబయ్యింది. శనివారం నుండి రెండు రోజుల పాటు జరిగే సమావేశం కోసం దేశ రాజధాని ఢిల్లీసర్వాంగసుందరంగా దర్శనిమస్తోంది. ఈ సదస్సుకు జి 20 దేశాధినేతలు, యూరోపియన్ యూనియన్‌కు చెందిన ఉన్నతాధికారులు, అతిథి దేశాలు, అంతర్జాతీయ సంస్థల ఉన్నతాధికారులు హాజరవుతున్నారు. వసుధైక కుటుంబం అనే థీమ్‌తో ఈ సమావేశాలు జరుగుతున్నాయి. సమావేశానికి హజరవుతున్న ప్రముఖల్లో అమెరికా అధ్యక్షలు జో బైడెన్, చైనా ప్రధానమంత్రి లి కియాంగ్ ఉన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ సమావేశంలో పాల్గొన లేనని ఇప్పటికే ప్రకటించారు. రష్యా నుంచి ఆ దేశ విదేశాంగ



మంత్రి సెర్గీ లావ్రోవ్ ప్రాతినిధ్యం వహిస్తారని్పుతిన్ చెప్పారు. కెనాడా, ఇంగ్లాండ్ ప్రధాన మంత్రులు జస్టిన్ ట్రూడో, రిషి సునక్ హాజరుకానున్నారు. జి 20 చర్చలతో పాటు, యుకె-ఇండియా వాణిజ్య చర్చలకు సంబంధించి ప్రత్యేక చర్చలల్లో మోడీతో సునక్ పాల్గొంటారు.




## ఇండియా కూటమితో ప్రభుత్వంలో భయం

- అందుకే పేరు మార్పు వ్యవహారం
- కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ

లండన్,సెప్టెంబర్8 జనవాహిని

ఇండియా-భారత్ పేరు మార్పు వివాదంపై మోదీ సర్కార్ లక్ష్యంగా విమర్శలు రాహుల్ గాంధీ గుప్పించారు. యూరప్ పర్యటనలో బిజీగా ఉన్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ విపక్ష ఇండియా కూటమిని చూసి పాలక బీజేపీకి వణుకు మొదలైందని, అందుకే దృష్టి మళ్లించే ఎత్తుగడలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఇండియా, అది భారత్ అనేది సరైన పదమని, మనం ఎవరనేది ఇది తెలియచెబుతుందని అన్నారు. అయితే ప్రభుత్వంలో భయం పట్టుకుందని, నా దృష్టిలో పేరు మార్పు వ్యవహారం భయం నుంచి వచ్చిన స్పందన అని రాహుల్ పేర్కొన్నారు. బెల్జియంలోని బ్రసెల్స్‌లో శు క్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## తండ్రి ఎవరో చెప్పుకోలేని దౌర్భాగ్యస్థితిలో చంద్రబాబు..

నేటికీ ఎన్టీఆర్ అల్లుడిగానే!: పేర్ని నాని



కృష్ణా జిల్లా: **జనవాహిని**

టీడీపీ అధినేత చంద్రబాబు వ్యాఖ్యలకు మాజీమంత్రి పేర్ని నాని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. గత 40 ఏళ్లలో చంద్రబాబు ఏనాడూ తన తండ్రి ఎవరో ఈ ప్రపంచానికి చెప్పు కున్న దాఖలాలు లేవని విమర్శించారు.తన తండ్రి ఎవరో చెప్పుకోలేని దౌర్భాగ్యస్థితిలో చంద్రబాబు ఉన్నాడని మండిపడ్డారు. తాను రాజశేఖర్ రెడ్డి, విజయమ్మల కుమారుడినని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిత్యం చెప్పుకుంటారని తెలిపారు. తల్లిదండ్రుల పేర్లు చెప్పుకోలేని చంద్రబాబు సీఎం జగన్ గురించి తప్పుగా మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.తల్లి , తండ్రి చనిపోతే తలకొరివి పెట్టలేని వాడు.. నేటికీ రామారావు అల్లుడినని చెప్పుకుంటాడని చంద్రబాబుపై మండిపడ్డారు పేర్ని నాని. నేను ఫలానా వాడి కొడుకుని అని చెప్పుకోలేని వాడు కూడా తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. రాజకీయాల్లో చంద్రబాబు ఉండటం అనవసరమని అన్నారు. పొలాల్లో తాడిచెట్టుకు, మర్రిచెట్టుకు కూడా వయసొస్తుందన్న ఆయన.. 80 ఏళ్ల వయసులో రాజకీయాల కోసం ఉక్రోషంతో దిగజారుడు మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు.చంద్రబాబు తలక్రిందులుగా తపస్సు చేసినా వైఎస్సార్‌సీపీ జెండాను కూడా టచ్ చేయలేడని పేర్నినాని అన్నారు.

## హోంగార్డు ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యత

ఐదు నెలలుగా హోంగార్డులకు జీతాల్లేవు

హోంగార్డును బానిసలుగా చూస్తున్నారు

డిజిపిని కలిసి ఫిర్యాదు చేసిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్8 **జనవాహిని**

హోంగార్డు రవీందర్ ఆత్మహత్యనేపథ్యంలో రాష్ట్ర డీజీపీని కాంగ్రెస్ నేతలు శుక్రవారం ఉదయం కలిశారు. అనంతరం టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... డీజీపీని కలిసి రెండు అంశాలను చర్చించామని తెలిపారు. హోంగార్డు రవీందర్ జీతాలు రాక ఆత్మహత్యపై డీజీపీ దృష్టికి తెచ్చామని అన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం, కేసీఆర్ చేసిన హత్య అని ఆరోపించారు. కేసీఆర్‌పై హత్యా నేరం కింద క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. హోంగార్డులకు ఐదు నెలలుగా జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని తెలిపారు. రాష్ట్రం దివాళా తీయడానికి కారణం కేసీఆర్ అవినీతి అని విరుచుకుపడ్డారు.



కాంట్రాక్టర్లు, కమిషన్లు ఇచ్చే వారికే బిల్లులు ఇస్తున్నారన్నారు. రవీందర్ పిల్లల చదువుల ఖర్చు ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డీజీపీని కోరామని టీపీసీసీ చీఎతెలిపారు.

## 20 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- బడ్జెట్ సమావేశాల తరవాత మళ్లీ భేటీ
- సిఎం జగన్ తిరిగి వచ్చాక తేదీల ఖరారు

అమరావతి,సెప్టెంబర్8 **జనవాహిని**

ఎపి అసెంబ్లీ సమావేశాలె 20వతేదీ నుంచి ప్రారంభమవుతాయని అధికార వర్గాల సమాచారం. ఈ సమావేశాలు వారం రోజులపాటు కొనసాగే అవకాశాలున్నాయి. అసెంబ్లీకి ముందుగా కేబినెట్ భేటీ అవుతుంది. ఆ తర్వాత అసెంబ్లీ సమావేశ మయ్యే అవకాశాలున్నాయి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు పూర్తయి ఆరు నెలలు కావస్తోంది. ఆరు నెలల వ్యవధిలో మరోసారి సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈనెల 24కి 6 నెలల గడువు తీరిపోతుండటంతో. .సమావేశాల అవసరం ఏర్పడింది. ఇప్పుడు జరగబోయే సమావేశాల్లో అయినా చర్చ సజావుగా జరుగుతుందేమో చూడాలి. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలతోపాటు ఏపీ అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఎన్నికల ఏడాదిలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి విషయంలో మరింత దూకుడుగా వ్యవహరించే అవకాశముంది. పొరుగు రాష్ట్రం తెలంగాణలో ఎన్నికల ఏడాది కేసీఆర్ ప్రభుత్వం



కీలక నిర్ణయాలు తీసుకుంది. బీసీ బంధు, మైనార్టీ బంధు, పోడు పట్టాల పంపిణీ, వివిధ నోటిఫికేషన్ల వంటి నిర్ణయాలతో ప్రజల్ని ఆకట్టుకోవాలని చూసింది. ఇటు ఏపీలో కూడా సేమ్ సీన్ రిపీటయ్యే అవకాశముంది. ఆ నిర్ణయాలను అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం ప్రకటిస్తుందని అంటున్నారు. దీనికి సంబంధించి కేబినెట్ లో చర్చిస్తారని తెలుస్తోంది. ఈ నెల 11న రాత్రి సీఎం జగన్ లండన్ నుంచి తిరిగి వస్తారని తెలుస్తోంది. జగన్ తిరిగి వచ్చిన తర్వాత పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జిలతో కీలక సమావేశం నిర్వహిస్తారు.

# సంపాదకీయం

## కుహనా రాజకీయాలకు పరాకాష్ట!

దేశప్రజలంతా ఇప్పుడు విపక్షాలతో పాటు, మన సంస్కృతి సంప్రదాయాలను కించపరుస్తున్న నేతలతో అత్యంత జాగ్రత్తగా ఉండాలి. వీరంతా ఇప్పుడు పెడబొబ్బలు పెడుతున్నారు. ఇండియా కూటమికేమో భారతదేశం అన్న పేరు రుచించడం లేదు. దేశ ఔన్నత్యాన్ని కాపాడాలన్న ఇంగితం లేని నేతలంతా కలిసి ఇండియా కిచిడీ కూటమిని తొలగిస్తున్నారన్న హాహాకారలు చేస్తున్నారు. డిఎంకెకు చెందిన మరో నేత మన సంప్రాదాయాలను తుంగలో తొక్కాలన్నారు. మలేరియాతో సమానమని ఒకాయన..డెంగ్యూతో సమానమని మరొకాయన, కుష్ఠువ్యాధికన్నా దారుణమని మరో పెద్దమనిషి తమ కడుపుమంటను బయటపెట్టుకున్నారు. భారతదేశం అన్నా, మన సంస్కృతి అన్నా గౌరవం లేని వారంతా మనకు పాలకులుగా మారారు. మరి కొందరు పాలకస్థానం ఆక్రమించేందుకు



బయలుదేరారు. కనుక ..మనమంతా జాగ్రత్తగా ఉండాలి. వీరి చేతుల్లో దేశం పేరే సురక్షితంగా ఉండదని తేలిపోయింది. వీరిచేతుల్లో ఇక దేశం సురక్షితంగా ఉంటుందంటే నమ్మగలమా ఆలోచించాలి. భారతదేశం నామాతృభూమి...భరవత వర్షే..భరత ఖండే అని నిత్యం చదువు తున్నాం.. దానినే ప్రవచిస్తే గుండెలు బాదుకుంటున్నారు. ఇండియా పేరును భారత్ అని ఉచ్చరించ గానే ఎందుకనో వీరంతా వీరంగం వేశారు. శివాలెత్తినట్లు మాట్లాడారు. మమ్ములను చూసి భయడపడ్డారని ఇండియా కూటమికి చెందిన నేతల్లో ఒకాయన అంటాడు. మేము ఇండియా పేరు పెట్టుకోగానే హడలి పోయాడని ఒకాయన వాచాలత్వం చాటుకున్నాడు. ప్రతిపక్ష కూటమికి చెందిన నేతలు రోజుకో విధంగా మాట్లాడుతున్నారు. ఈ తతంగం ఇలా సాగుతుండగానే ఘనత వహించిన తమిళ ప్రభువులు మరో వివాదాన్ని తెరపైకి తెచ్చారు. సనాతన సంప్రదాయాన్ని తూలనాడారు. అలాగే అంటాను...ఏం చేసుకుంటా రో చేసుకోండని అన్నాడు. మన సంప్రదాయాన్ని మలేరియా, కుష్టు, డెంగ్యూలతో పోల్చారు. అయినా ఇండియా కూటమిలో ఉన్న పెద్దెలవరూ నోరు మెదపలేదు. ఇదంతా ఓ పథకం ప్రకారం చేస్తున్న దాడిగా చూడాలి. ఇలా దేశంపైనా, సంస్కృతిపైనా ముప్పేట దాడి చేస్తున్న వారిపట్ల ప్రజలు మిన్నకుండరాదు. భారతదేశం పేరు వాడుకలో భారత్‌గా మారిస్తే, ఎట్లా గుండెలు బాదుకుంటున్నారో చూస్తున్నాం. బిజెపి మీద విరుచుకుపడుతున్న తీరును ఎవరూ తప్పు పట్టడం లేదు. మీ రాజకీయం కోసం బిజెపితో తలపడితే ఎవరికీ అభ్యంతరం లేదు. భారత్ అనగానే విమర్శలు చేయడం, సంప్రదాయాలను విమర్శించడం మాత్రం సహించరాని నేరం. మీకు దేశమన్నా, మన సంప్రదాయాలన్నా అభిమానం లేకపోవచ్చు. మీకు అధికారమే పరమావధి కావచ్చు. కానీ ప్రజలకు మాత్రం దేశం, సంప్రదాయం కూడా ముఖ్యమే. తాజాగా ఈ రెండు వివాదాల్లోనూ విపక్షాలు మోడీని ఢీకొనే లక్ష్యంతో మన ఉనికినే ప్రశ్నించే చర్యలకు దిగడం ముమ్మాటికీ ఆక్షేపణీయమే. ఐకమత్యంగా ఉండి తీరతాం..దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్దాం అని చెప్పాల్సిన విపక్షనేతలు విద్వేష ప్రసంగాలు చేయడం దారుణం. ఉదయనిధి స్టాలిన్ మాటలు కలకలం సృష్టించిన మాట నిజమే. దానిని ఆయన ఖండిస్తారని అనుకున్నాం. కానీ డిఎంకె స్కంధావార మంతా ఔను..అంటాం ఏం చేసుకుంటారో చేసుకోండని తొడలు కొడుతున్నారు. ఇలాంటి నేతలు పాలకులుగా ఉండడం భారత ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యంగా చూడాలి. పార్లమెంటు భవనం ప్రారంభానికి ముర్మును పిలవకపోవడంతో సనాతనాన్ని పోల్చి ఉదయనిధి మాట్లాడడం మరో దారుణం. దానికీ దీనికి సంబంధం ఏమిటో చెప్పాలి. సనాతన ధర్మానికి,మోడీకి సంబంధం ఏమిటో డిఎంకె వాదులంతా ఏమిటో చెప్పాలి. కులతత్వం, మతతత్వం తొలగిపోవడం మంచిదే. అందుకు ఈ రాజకీయ నాయకులంతా సిద్దంగా ఉన్నారా అన్నది చెప్పాలి. సిద్దంగా ఉంటే కులగణన ఎందుకు అడుగుతున్నారు. క్రిష్టియన్లుగా మారిన దళితులకు మళ్లీ దళిత రిజర్వేషన్లు ఎందుకు అడుగుతున్నారు. ఇవన్నీ సమస్యలే. కులరహిత, మతరహిత సమసమాజం కోరుకునే నేతలు ఇలాగేనా మాట్లాడేదని అనుమానం కలుగుతోంది. ఉదయనిధి వంటి వారు చెబుతున్నట్టుగా అసమానత, వివక్ష మన ధర్మంలో భాగం కాదు..మన ధర్మంలో లేదు..తమ రాజకీయాల కోసం రాజకీయ నాయకులు కులమతాలను రెచ్చగొట్టారు. అసమనాతలను రెచ్చగొట్టారు. పేదలను పేదలుగా ఉంచారు. వారి పేరు చెప్పి అధికారదర్పం వెలగబెడుతున్నారు. తాము అధికార దర్పం అనుభవిస్తూ దేశంలో అసమనాతలను కొనసాగిస్తున్నారు. తాము వాటిని వ్యతిరేకిస్తామని, సంస్కరణలను కోరుకుంటా మని చెప్పడం కాదు... చేసి చూపడం లేదు. సంస్కరణతో సనాతనత్వం మారదు. మన విధానాలు మారాలి. మన దృష్టికోణం మారాలి. భారతీయ సమాజానికి పట్టిన కుల,మతాల చీడను వదిలించడానికి ఏం చేశారో చెప్పాలి. లేదా ఏంచేయాలనుకుంటున్నారో చెప్పాలి. భారతీయ సమాజంలో సమానత్వం అన్నది సనాతన ధర్మ లక్షణం. ఎన్నో రుగ్మతలను దూరం చేసుకుంటూ వచ్చాం. ఇంకా మార్చాల్సిన అసవరం గుర్తించి ముందుకు సాగుతున్నాం. ప్రజలలో చైతన్యం పెరగడానికి విద్యను నిర్బంధం చేయాలి. ప్రతి ఒక్కరికి అవకాశాలు రావాలి. రాజకీయ సంస్కరణలు రావాలి. కుటుంబ పాలన పోవాలి. కరుణానిధి కుటుంబమే అధికారం అవలంబించడం కాదు. అందరికీ అవకాశం రావాలి. కుటంబ పాలనను ఆలంబనగా చేసుకుని మాట్లాడే వారిని ప్రజలే దూరం పెట్టాలి. కరుణానిధి, కాంగ్రెస్ కుటుంబ పాలననుంచి దేశం విముక్తం అయితే ప్రజల ఆలోచనా ధోరణి కూడా పెరుగుతుంది. ఎప్పటికప్పుడు కొత్త వాదనలను రేకెత్తించడం, ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగగొట్టడం, తమ రాజకీయ పబ్బం గడుపుకునే ఉదయనిధి లాంటి వారు మంచి మాట్లాడుతారని అనుకోవడం పొరపాటే కాగలదు. వాదనలను తెరపైకి తీసుకుని రావడం, దానికి తామే సమాధానం చెప్పడం, కోటరీతో భేష్ అనిపంచుకోవడం నికృష్ఠ రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. ఇలాంటి కుహనా రాజకీయాలను ప్రజలు దునుమాడాలి.

# ఢిల్లీలో అడుగు పెట్టిన రిషి సునాక్..

## బ్రిటన్ ప్రధాని అయిన తర్వాత మొదటిసారి

బ్రిటన్ ప్రధాని, భారతదేశానికి అల్లుడు.. రిషి సునాక్ ఇండియాకు విచ్చేశారు. జీ20 శిఖరాగ్ర సదస్సు కోసం ఆయన మనదేశానికి వచ్చేశారు. బ్రిటీష్ ప్రధాన మంత్రి అయ్యాక రిషి సునాక్ మొదటిసారి రావడంతో ఘనస్వాగతం పలికారు.కేంద్ర సహాయ మంత్రి అశ్వినీ కుమార్ చౌబే రిషి సునాక్‌కు ఘనస్వాగతం పలికారు. అటు సునాక్ బంధువులు కూడా ఆయన్ని ఆహ్వానించేందుకు భారీగా ఎయిర్‌పోర్టుకు వచ్చారు. రిషి సునాక్‌కు ఢిల్లీలోని షాంగ్రిలా హోటల్‌లో బస ఏర్పాట్లు చేశారు. ఎయిర్ పోర్ట్ నుంచి ఆయన నేరుగా షాంగ్రిలా హోటల్‌కు వెళ్లారు.ఇదిలా ఉంటే ఈ శిఖరాగ్ర సదస్సుకు భారత్ అధ్యక్షత వహించడంపై రుషి సునాక్ హర్షం వ్యక్తం చేశారు. సరైన సమయంలో సరైన దేశానికి జీ20 సదస్సు నిర్వహించే అవకాశం వచ్చిందన్నారు. యూకే, భారత్ మధ్య ఉన్న సంబంధం వర్తమానం కంటే రెండు దేశాల భవిష్యత్తును ఎక్కువగా నిర్వచిస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. భారత్‌లో శనివారం, ఆదివారం జరగనున్న సదస్సులో ప్రపంచం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాళ్లను పరిష్కరించేందుకు భారత్‌తో కలిసి పని చేస్తామని రిషి సునాక్ చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడం మొదలు వాతావరణ మార్పులకు అడ్డుకట్ట వేయడం వరకు అన్నింటిలోనూ పాలు పంచుకుంటామన్నారు.జి-20 పర్యటనకు ముందు ఢిల్లీలో రిషిసునాక్ కుటుంబం, బంధువులు ఆయనకు ఘనస్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే వారంతా ఢీల్లీ చేరుకున్నారు. సునాక్ బంధువులు పంజాబీ సంగీతం, పూల బొకేలతో స్వాగతం పలికి, నాన్‌స్టాప్ డ్యాన్స్‌తో విందును నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే బీజీ షెడ్యూల్ కారణంగా రుషి సునాక్ ఈ కార్యక్రమానికి హాజరవుతారా..? లేదా అనేది క్లారిటీ రాలేదు.

**రిషి సునాక్ ప్రస్థానం ఇదీ..**

ఇక రిషి సునాక్ 1980 మే 12న సౌథాంప్టన్‌లో జన్మించారు. ఆయన పూర్వీకుల మూలాలు పంజాబ్‌లో ఉన్నాయి. పంజాబ్ నుంచి వారు తొలుత తూర్పు ఆఫ్రికాకు వలస వెళ్లారు. అక్కడ సంతానం కల్గిన తర్వాత పిల్లలతో కలిసి ఇంగ్లండ్ వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. రిషి సునాక్ తండ్రి యశ్‌వీర్ కెన్యాలో, తల్లి ఉష టాంజానియాలో జన్మించారు. వీరి కుటుంబాలు బ్రిటన్‌కు వలస వెళ్లిన తర్వాత అక్కడే స్థిరపడ్డారు. రుషి సునాక్ భార్య, బెంగళూరుకు చెందిన ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి ,సుధామూర్తి దంపతుల కుమార్తె అక్షతామూర్తి. సునాక్ బంధువులు పంజాబ్‌లో పెద్దసంఖ్యలో ఉండగా, భార్య తరఫున బంధువులు కర్నాటకలో ఉన్నారు.



ముస్తాబైన ఢిల్లీ..

జీ-20 శిఖరాగ్ర సదస్సుకు ఢిల్లీ సిద్ధమైంది. ఇప్పటికే కొంతమంది సభ్య దేశాల అధినేతలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధుల రాకతో సందడి మొదలైంది. అగ్రదేశాల నేతలు ఇప్పటికే పలువురు భారత్ చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, బ్రిటన్ ప్రధాని రిషి సనాక్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకు రెండు రోజుల పాటు ఢిల్లీలో ఆతిథ్యం ఇవ్వనున్నారు.

# తప్పనిసరి హాల్‌మార్కింగ్ పరిధిలోకి మరిన్ని జిల్లాలు.. తెలుగు రాష్ట్రాల్లో ఇక్కడే..

దిల్లీ: బంగారు నగలకు హాల్‌మార్కింగ్ తప్పనిసరిచేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని మరిన్ని జిల్లాలకు కేంద్రం వర్తింపజేసింది.మూడో దశలో భాగంగా 16 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలోని 55 జిల్లాల్లో కొత్తగా అమల్లోకి తీసుకొచ్చింది. ఏపీ నుంచి 5, తెలంగాణలో 4 జిల్లాలు తాజాగా ఈ జాబితాలో చేరాయి. బంగారం స్వచ్ఛతను సూచించే హాల్‌మార్కింగ్‌ను 2021 జూన్ 16 వరకు స్వచ్ఛందంగా అమలు చేయాలని సూచించింది. ఆ తర్వాత నుంచి దశలవారీగా అమలు చేస్తూ వస్తోంది. మూడో దశతో దేశవ్యాప్తంగా 343 జిల్లాల్లో తప్పనిసరి నిబంధన అమల్లోకి వచ్చినట్లయ్యింది. ఈ మేరకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.

2021 జూన్ 23న తొలుత 256 జిల్లాల్లో బంగారు ఆభరణాలకు హాల్‌మార్కింగ్ తప్పనిసరి నిబంధనను కేంద్రం తీసుకొచ్చింది. 2022 ఏప్రిల్ 4న నుంచి రెండో ఫేజ్‌లో భాగంగా 32 జిల్లాలను, తాజాగా 55 జిల్లాల్లో హాల్‌మార్కింగ్‌ను తప్పనిసరి చేశారు. హాల్‌మార్కింగ్‌కు నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్న బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (%దీ×ూ%) ఈ నిబంధనను సమర్థంగా అమలు చేస్తోందని, రోజుకు సగటున 4 లక్షల బంగారు ఆభరణాలకు హాల్‌మార్కింగ్ జరుగుతోందని కేంద్రం తెలిపింది. రిజిస్టర్డ్ జువెలర్స్ సంఖ్యతో పాటు పరీక్ష, హాల్ మార్కింగ్ కేంద్రాల సంఖ్య సైతం పెరిగిందని పేర్కొంది. బీఐఎస్ కేర్ యాప్ ద్వారా వినియోగదారులు ఆభరణాల స్వచ్ఛతను ఆభరణంపై ఉండే హెచ్‌యూఐడీ ఎంటర్ చేసి తనిఖీ చేసుకోవచ్చని తెలిపింది. బీఐఎస్ కేర్ యాప్ డౌన్‌లోడ్స్ సైతం 2021-22లో 2.3 లక్షలుగా ఉండగా.. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరానికి 12.4లక్షలకు చేరినట్లు వెల్లడించింది.



# అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం

## మనిషి గౌరవాన్ని పెంచేదే చదువు



న్యూఢిల్లీ,సెప్టెంబర్8 ప్రతి ఏడాది సెప్టెంబర్ 8వ తేదీని 'అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం'గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. నవంబర్ 17, 1965 సంవత్సరంలో యునెస్కో సభ్యదేశాల విద్యాశాఖ మంత్రుల మహాసభ అనంతరం అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రకటించగా 1966 నుండి జరుపుకుంటున్నాం. అక్షరాస్యత అంటే సాంప్రదాయకంగా భాషను ఉపయోగించేందుకు అవసరమైన చదవటం, రాయటం, వినటం, మాట్లాడటం అనే నాలుగు ప్రాథమికాంశాలు తెలుసుకోవటాన్నే అక్షరాస్యత అనవచ్చు. అయితే మనిషి దైనందిన జీవితంలో ఈ రాయడం, చదవటం మాత్రమే అక్షరాస్యత అనేది కాదనీ, అక్షరాస్యత అంటే మనిషి గౌరవం, అవకాశాలు, అభివృద్ధి గురించి చెప్పడమే నిజమైన అక్షరాస్యత అని కొంతమంది పెద్దలు చెబుతుంటారు. ఉన్నతమైన జీవనానికి ప్రపంచం అన్నిరంగాల్లో ముందుకు సాగేందుకు విద్య, విజ్ఞానం ఎంతో అవసరం. అయితే ప్రపంచంలో కొన్ని దేశాలు వెనుకబడి ఉండడానికి నిరక్షరాస్యత ముఖ్యకారణం. అలా వెనకబడిన దేశాలను ముందుకు తీసుకురావడానికే అక్షరాస్యతను శాతాన్ని పెంచాలి. ఇది పిల్లల్లోనే కాకుండా వయోజన విద్య మీద కూడా కేంద్రీకరించబడింది.ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు. ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుండటం తప్ప మరోటి కాదు. బీహార్, ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు సగటు అక్షరాస్యతా శాతానికి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మొత్తం మీద ప్రపంచ నిరక్షరాస్యుల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం క్షరాస్యత సాధించాల్సిన అవసరం ఉంది . స్వాతంత్యం÷-ర వచ్చిన 56ఏళ్లు గడుస్తున్నా 65 శాతం అక్షరాస్యతనే సాధించగలిగాము . అందరూ చదివినప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతుంది.

# రవీందర్ ఆత్మహత్య దురదృష్ణకరం

## హోంగార్డు వ్యవస్థలో నిత్య బానిసత్వం

## దీనికి ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత: కిషన్ రెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్8:హోంగార్డు రవీందర్ ఆత్మహత్యకు యత్నించడం బాధాకరమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇది ప్రభుత్వ హత్య అన్నారు. జీతాలు చెల్లించకుండా వేధించడం దారుణమన్నారు. హోంగార్డు వ్యవస్థను ప్రభుత్వం అవమానిస్తోందని విమర్శించారు. హోంగార్డు వ్యవస్థలో శ్రమదోపిడీ జరుగుతోందని.. ప్రతికూల పరిస్థితుల్లో వారు విధులు నిర్వర్తిస్తున్నారని వెల్లడిం చారు. హోంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చూడాల న్నారు. బందోబస్తు సమయాల్లో ప్రత్యేక అలవెన్స్‌లు ఇవ్వాలని కోరారు. హోంగార్డుల హక్కుల సాధన కోసం తాను ముందుంటా నని హామీ ఇచ్చారు. గతంలో శాసనసభలో తాను ప్రశ్నిస్తే.. హోంగార్డులకు ఉద్యోగ, ఆరోగ్య, సామాజిక భద్రత కల్పిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. అలా చెప్పి ఐదున్నరేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు వాటిని అమలు చేయలేదన్నారు. రవీందర్ ప్రాణాలు కాపాడాలని అందుకు నేను కృషి చేస్తానని చెప్పారు. రవీందర్ ఆత్మహత్యాయత్నానికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హోంగార్డు కుటుంబ సభ్యులు జీతాలు లేక రోడ్డున పడుతున్నారు. హోంగార్డులు 16 గంటలు పనిచేస్తున్నారు. హోంగార్డు వ్యవస్థలో శ్రమ దోపిడి జరుగుతోంది. హోంగార్డులకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో హోంగార్డులు పనిచేస్తున్నారు. హోంగార్డు వ్యవస్థను ప్రభుత్వం అవమానిస్తోంది. పోలీస్ వ్యవస్థలో సైతం హోంగార్డులకు అవమానం జరుగుతోందని పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో మళ్లీ.. బాలుడిపై వీధి కుక్క దాడి



హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో వీధి కుక్కలు మరోసారి రెచ్చిపోయాయి. టప్పాచబుత్రలో కుక్క దాడి చేయడంతో ఓ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. తన తల్లితో కలిసి బాలుడు విధిలో నడుస్తూ వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. అయిదేళ్ల బాలుడిని కుక్క కరిచిన దృశ్యాలు స్థానిక సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి.అయితే బాలుడి తల్లి వెంటనే గుర్తించి అప్రమత్తమవ్వడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే అప్పటికే కుక్క బాలుడి చెవిని కొరికేసిందని తెలుస్తోంది. వెంటనే బాధిత బాలుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కాగా రెండురోజుల క్రితం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసినట్లు తెలుస్తోంది. చిన్నారికి జర్జరీ చేశారని, అందుకోసం తల్లిదండ్రులు రూ. 3 లక్షలు వెచ్చించినట్లు ఓ వ్యక్తి ట్వీట్ చేశారు.

# సీనియర్ బీజేపీ నాయకుడు మృతి

ధర్మపురి న్యూస్ సెప్టెంబర్ 08 మార్పు దినపత్రిక ప్రతినిధి:జగిత్యాల జిల్లాలోని ధర్మపురి మండలంలో గల స్థానిక తుమ్మెనాల గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యుడు బీజేపీ సోషల్ మీడియా ఇంచార్జ్ సీనియర్ నాయకుడు బుర్ర రాము గౌడ్ గురువారం రోజు మధ్యాహ్నం వేళలో అనారోగ్య కారణంగా ధర్మపురి పట్టణ కేంద్రంలో గల స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా అక్కడి ఆసుపత్రి వైద్యుడి సూచన మేరకు కరీంనగర్ పట్టణ కేంద్రంలో గల స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికీ తరలించగా అక్కడ పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ పట్టణ కేంద్రంలో గల స్థానిక నిమ్స్ ఆసుపత్రికీ తరలించగా తీవ్ర గుండె పోటుకు గురి అయి శుక్రవారం అర్ధరాత్రి వేళలో బుర్ర రాము గౌడ్ మృతి చెందడంతో ఆయన స్వగ్రామం అయినా పెద్దపల్లి జిల్లాలోని మద్దికుంట గ్రామంలో శుక్రవారం రోజు మధ్యాహ్నం వేళలో ఆయన అంత్యక్రియలను నిర్వహించారు. ఆయన మరణ వార్త తెలియడంతో



ధర్మపురి నియోజకవర్గ బీజేపీ శ్రేణులతో పాటు, ధర్మపురి మండల ఆర్ఏంపీ పీయంపీ మండల అసోసియేషన్ పక్షాన తీవ్ర సంతాపన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు సంఘీభావంను తెలిపారు. యువ నాయకుడు యువ వైద్యుడు బుర్ర రాము గౌడ్ లేని లోటును గుర్తు చేసుకోని

ఆయన సన్నిహితులు, మిత్రులు, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, గ్రామ ప్రజలు, బీజేపీ పార్టీ శ్రేణులు శోక సంద్రంలో మునిగి పోయారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి ప్రశాంత్ రెడ్డి దంపతులు



బాల్కొండ న్యూస్ సెప్టెంబర్ 08 మార్పు దినపత్రిక ప్రతినిధి:
బాల్కొండ మండలం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు పులింటి సుదర్శన్ రెండవ కుమార్తె అభినయ-లక్ష్మీ నారాయణ వివాహం బాల్కొండ మండల కేంద్రంలోని (యం కే) గార్డెన్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈవివాహానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి-వేముల నీరజ రెడ్డి దంపతులు ఇద్దరు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహానికి రాజకీయ ప్రముఖులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు మంత్రి వెంట ఉన్నారు

## యువతి వివాహానికి బండారి లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం



మీర్ పేట్ న్యూస్ సెప్టెంబర్ 08 మార్పు దినపత్రిక ప్రతినిధి:
మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కీ చెందిన రూప వివాహానికి ఉప్పల్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.ఎల్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా,సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ ప్రెసిడెంట్ పర్విన, బాగ్యమ్మ , జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గుండె తరుక్కుపోయింది

-ముత్యాల సునీల్ కుమార్



బాల్కొండ న్యూస్ సెప్టెంబర్ 08 మార్పు దినపత్రిక ప్రతినిధి:
బాల్కొండ మండలం ఇత్వార్ పెట్ గ్రామంలో నిన్న వీడిసి భవన నిర్మాణం కోసం తవ్విన గుంతలో పడి శరణ్ (4) చిట్టాపుర్,నాస్తిక్ (5) ఇత్వార్ పెట్ అనే చిన్నారులు దురదష్టవశాత్తూ మరణించారు. ఈరోజు కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ చిన్నారుల కుటుంబాలను పరామర్శించి వారిని ఓదార్చారు. జరిగిన నష్టం పుడ్చలేనిదని కన్నీటి పర్యంతమయ్యారు.ముక్కుపచ్చలారని చిన్నారులు కానరాని లోకాలకు వెళ్ళడంతో గుండె తరుక్కుపోతుందని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు..కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## యునీ ప్లాంట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెనీ ప్రారంభించిన బండారు లక్ష్మారెడ్డి



రామంతాపూర్ న్యూస్ సెప్టెంబర్ 08 మార్పు దినపత్రిక ప్రతినిధి:
రామంతాపూర్ ఇంద్ర ఇంపరియా బిల్డింగ్ లో ప్రాప్రియేటర్ పెట్లోళ్ల లష్మికాంత్ రెడ్డి మరియు భారత్ రెడ్డి ఏర్పాటుచేసిన యూని ప్లానెట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ని చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ప్రారంభించిన బి ర్ స్ పార్టీ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి, ఈ సందర్భంగా

వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు తక్కువ ఫీజుతో ప్రాసెసింగ్ చేయాలని, అదేవిధంగా నిరుపేద విద్యార్థులు ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కి వెళ్లే వారికి తన వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి ర్ స్ పార్టీ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సిద్ధి మహేందర్ గుప్తా ,సూరం శంకర్, బోసాని పవన్ కుమార్, విద్యార్థి నాయకుడు ప్రశాంత్ గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఉత్తమ అంతర్జాతీయ జర్నలిస్ట్ అవార్డ్ అందుకున్న డోంగ్రీ రవీందర్




సిర్పూర్ న్యూస్ సెప్టెంబర్ 08 మార్పు దినపత్రిక ప్రతినిధి సాయి కృష్ణ: కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టీ) మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ డోంగ్రీ రవీందర్ కి అంతర్జాతీయ ఉత్తమ జర్న లిస్ట్ అవార్డు అంతర్జాతీయ మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి అంది చారు అనంతరం అంతర్జాతీయ మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి మాట్లా డుతూ ప్రజా సమస్యలను వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగేవరకు జర్నలిస్ట్ డోంగ్రీ రవీందర్ నిరంతరం పనిచేయడం అభినందనీయమన్నారు. నిజాన్ని నిర్భయంగా వార్తలు రాయడంలో డోంగ్రీ రవీందర్ ముందు ఉంటరాని అన్నారు కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల, పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజాసంక్షేమే ధ్యేయంగా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ , ప్రజల మన్నలను పొందుతున్న డోంగ్రీ రవీందర్ అని కొనియాడారు.

## గ్రామంలో వీధి వీధిన కుక్కల బెడద



కమ్మరి పల్లి న్యూస్ సెప్టెంబర్ 08 మార్పు దినపత్రిక ప్రతినిధి:
కమ్మరి పల్లి మండలం బషీరాబాద్ గ్రామంలో సుమారు 300-500 మధ్య కుక్కలు గ్రామంలోఉన్నాయి. ఈ కుక్కలు గ్రామంలో వీధి వీధిన ఉంటూ గ్రామంలో తిరుగుతూ మనుషుల పై, మేకల పై, గొర్రె ల పై దాడి చేయడం వలన పశువులు ప్రజలు హాస్పిటల్ బారిన పడుతున్నారు ఇప్పటికైన ప్రభుత్వం అధికారులు చొరవ చూపి కుక్కలను చంపడానికిపర్మిషన్ ఇవ్వాలని వెంటనే నిధులను కేటాయించాలి. ఇప్పటికేయినా అధికారులు స్పందించి వెంటనే పర్మిషన్ ఇవ్వగలరని బషీరాబాద్ సర్పంచ్ సక్కారం అశోక్ కోరారుమనుషులు కుక్కల దాడుల వల్ల హాస్పిటల్ పాలు అవుతున్నారు,కావున గ్రామాల్లో షికారీ కుక్కలను పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలిదయచేసి పై అధికారులు స్పందించి కుక్కలను చంపడానికి పర్మిషన్ ఇవ్వాలని కోరడం జరిగిందిమరియు గ్రామంలో కోతులు మొక్కజొన్న పంటలను పాడుచేస్తూ గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలపై దాడులకు పాల్పడుతున్న కోతులను పట్టడానికి పర్మిషన్ ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి వేముల




బాల్కొండ న్యూస్ సెప్టెంబర్ 08 మార్పు దినపత్రిక ప్రతినిధి:
బాల్కొండ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిర్మాణ పనులను శుక్రవారం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణమంతా కలియతిరిగారు. క్యాంపు కార్యాలయ నిర్మాణం తుది దశకు చేరుకున్నదని, ఫినిషింగ్ వర్క్స్ త్వరగా పూర్తి చేయాలని వర్క్ ఏజన్సీని, అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సీఎం కేసిఆర్ గారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలనేది సీఎం ప్రధాన ఉద్దేశమన్నారు.

# రష్యా ఉక్రెయిన్ యుద్ధం విషయంలో.. భారత్ అలా చేయడం సరైనదేనన్న మన్మోహన్ సింగ్

రష్యా, ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధం ఇంకా కొనసాగుతునే ఉంది. ఇప్పటికీ ఎక్కడో ఓ చోట బాంబుల వర్షం కురుస్తూనే ఉంది. అయితే ఈ రెండు దేశాల మధ్య జరుగుతున్నటువంటి యుద్ధం విషయంలో ఇండియా ప్రదర్శించి న తీరుపై ప్రధానీ మన్మోహన్ సింగ్ తన స్పందనను తెలియజేశారు.

ఈ యుద్ధం విషయంలో భారత్ చూపించిన స్వతంత్ర వైఖరీ సరైనదేనని సమర్థించారు. సార్వభౌమత్వం, దేశ ఆర్థిక ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి భారత్ చాలా మంచి పని చేసిందని ప్రశంసించారు. అలాగే ఇదే సమయంలో శాంతిని నెలకొల్పే ఆవశ్యకతను ప్రస్తావించినట్లు తెలిపారు. అయితే ఓ ఇంగ్లీష్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మన్మోహన్ సింగ్ ఈ విధంగా మాట్లాడారు. అలాగే ఇండియా జీ20 సదస్సుకు సారథ్యం వహిస్తుండటంపై కూడా ఆయన తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.

నా జీవిత కాలంలో ఇండియాకు జీ20 సారథ్య బాధ్యతలు రావడం ఆనందంగా ఉందని తెలిపారు. జీ 20 దేశాధినేతలకు



ఇండియా ఆతిథ్యం ఇవ్వడాన్ని నేను చూస్తున్నానని.. అలాగే భారత పాలన నిర్మాణంలో విదేశాంగ విధానం చాలా కీలకమైనదని చెప్పారు. అయితే ఇది ప్రస్తుతం పార్టీల స్వప్రయోజనాలకు కీలకమైన అంశంగా మారిపోయినట్లు వివరించారు. అయితే తన హయంలో పార్టీ రాజకీయాల కంటే విదేశాంగ విధానానికే అత్యధిక ప్రాధాన్యం ఉండేదని పేర్కొన్నారు. అలాగే ఈ దౌత్యం విషయంలో పార్టీ రాజకీయాలకు వాడుకునే విషయంలో సంయమనం పాటించడం ముఖ్యమని అన్ని రాజకీయ పార్టీలకు ఆయన సూచనలు చేశారు. అలాగే రష్యా, ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణలపై భారత్ స్పందన గురించి మాట్లాడుతూ.. రెండు లేదా అంతకంటే ఎక్కవ దేశాల మధ్య ఘర్షణ జరుగుతున్నప్పుడు ఏదో ఒకదానికి మద్ధతుగా ఉండటం దేశాలకు చాలా కష్టమైన విషయం.

అయితే ఈ విషయంలో దేశ సార్వభౌమత్వం, ఆర్థిక ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తూ.. ఇండియా తీసుకున్న వైఖరీ సరైనదేనని తాను భావిస్తున్నట్లు చెప్పారు. సైనిక ఘర్షణను పరిష్కరించే వేదికగా జీ20ని ఎప్పుడూ కూడా పరిగణించలేదని చెప్పారు. అయితే భద్రతాపరంగా ఉన్నటువంటి విభేదాలను పక్కన పెట్టి వాతావరణ మార్పులు, అసమానతలు, అంతర్జాతీయ వాణిజ్యంలో నమ్మకాన్ని నెలకొల్పే అంశాలపై ఈ జీ20 వేదిక దృష్టి పెట్టడం ముఖ్యమని తెలిపారు. అలాగే భారత సరిహద్దుల పరిరక్షణకు సంబంధించి ప్రధాని మోదీ అధ్యక్షతన ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ఇలాంటి విషయంలో తాను ఎటివంటి సలహాలు ఇవ్వడానికి ఇష్టం లేదని చెప్పారు. అలాగే 2008లో చంద్రయాన్ పేరిట ప్రారంభమైన అంతరిక్ష ప్రయోగాలు సరికొత్త శిఖరాలకు చేరుకోవడం గర్వంగా ఉన్నట్లు తెలిపారు.

## చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### – ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం

తిరుపతి,సెప్టెంబర్8(: తిరుపతిలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. శుక్రవారం నగరి మండలం ధర్మాపురం వద్ద ఓ లారీ బీభత్సంతో ఐదుగురి ప్రాణాల్లో గాల్లో కలిసిపోయాయి. వేగంగా దూసుకొచ్చిన లారీ అదుపుతప్పి వ్యాను, కారు, బైకుతో పాటు జాతీయ రహదారిపై మార్కింగ్ వేస్తున్న నలుగురిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. వారిలో నలుగురికి తీవ్రంగా గాయపడగా.. నలుగురు స్వల్పంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని గాయపడ్డ వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో ఓ లారీ రోడ్డుకు అడ్డంగా పడింది. అదే మార్గంలో వస్తున్న కారు.. రోడ్డుకు అడ్డంగా పడిన లారీని ఢీకొట్టింది. దీంతో కారులోని ఇద్దరు మృతి చెందారు. ఇదే మార్గంలో వస్తున్న బైక్ కూడ కారును ఢీకొట్టింది. దీంతో బైక్ పై ఉన్న ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటనలో మరో ఎనిమిది మంది గాయపడ్డారు. గాయపడిన వారిని నగరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రోడ్డుపై ఆగి ఉన్న లారీని మరో లారీ, కారు, బైక్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు చెబుతున్నారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మంటలు ప్రయాణికుల అప్రమత్తతో తప్పిన ముప్పు

మిర్యాలగూడ,సెప్టెంబర్8 నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ సమీపంలో కృష్ణాపురం వద్ద రోడ్డుపై అగ్ని ప్రమాదం జరిగింది. గురువారం రాత్రి ఓ ప్రయివేటు బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ బస్సు కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ కు చెందినట్లుగా గుర్తించారు. వెనుక టైర్ పేలడంతో ప్రమాదం జరిగినట్టుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సు హైదరాబాద్ నుండి నెల్లూరు వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 26మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రయాణికుల అప్రమత్తతతో ప్రాణ నష్టం తప్పింది. మంటల ధాటికి బస్సు పూర్తిగా దగ్ధమైంది.

## వరల్డ్ కప్‌కు టెండుల్కర్‌కు గోల్డెన్ టిక్కెట్

### స్వయంగా అందచేసని జైషా




ముంబై,సెప్టెంబర్8: భారత్ వేదికగా ఈ ఏడాది ఐసీసీ వన్డే వరల్డ్ కప్ జరుగనున్నది. ప్రపంచ కప్‌ను ప్రత్యేకంగా మార్చేందుకు బీసీసీఐ ప్రత్యేక చొరవ చూపుతున్నది. ఇందులో భాగంగా దేశంలోని ప్రముఖులను ప్రపంచకప్ చూసేందుకు ఆహ్వానిస్తున్నది. ఇందు కోసం 'గో÷–డలెన్ టికెట్ ఫర్ ఇండియా ఐకాన్స్' తీసుకువచ్చింది. తొలి టికెట్‌ను బాలీవుడ్ మెగాస్టార్, సీనియర్ నటుడు అమితాబ్ బచ్చన్‌కు అందజేసింది. తాజాగా క్రికెట్ దేవుడిగా పిలుచుకునే సచిన్ టెండుల్కర్‌కు టికెట్‌ను బీసీసీఐ అందజేసింది. బోర్డు కార్యదర్శి జైషా సచిన్ టెండుల్కర్‌ను కలిసి గో÷–డలెన్ టికెట్‌ను అందజేసి, ప్రపంచకప్‌ను వీక్షించేందుకు రావాలని ఆహ్వానించారు.ఈ సందర్భంగా బీసీసీఐ ట్వీట్ చేసింది. గో÷–డలెన్ టికెట్ ఫర్ ఇండియా ఐకాన్స్‌లో కార్యక్రమంలో భాగంగా బీసీసీఐ కార్యదర్శి జైషా భారత రత్న సచిన్ టెండుల్కర్‌కు గో÷–డలెన్ టికెట్ బహుకరించారని ట్వీట్ చేసింది. సచిన్ ఎన్నో క్రికెట్ ప్రయాణం తరతరాలకు స్ఫూర్తినిచ్చిందని, ఇప్పుడు ఐసీసీ క్రికెట్ వరల్డ్ కప్‌లో భాగమై.. ప్రత్యక్షంగా మ్యాచ్‌లను వీక్షిస్తాడని బీసీసీఐ ట్వీట్ చేసింది. ఇదిలా ఉండగా.. ఐసీసీ మెగా టోర్నీ అక్టోబర్ 5 నుంచి ప్రారంభంకానున్నది. తొలి మ్యాచ్ ఇంగ్లండ్– న్యూజిలాండ్ మధ్య జరుగనుండగా.. భారత జట్టు తొలి మ్యాచ్ ఆస్ట్రేలియాతో అక్టోబర్ 8న చెన్నైలో తలపడనున్నది. అక్టోబర్ 14న అహ్మదాబాద్‌లో భారత్–పాక్‌ల మధ్య మ్యాచ్ జరగనుంది. ప్రపంచకప్గ్ ÷నైల్ మ్యాచ్ నవంబర్ 19న జరగనుంది.

## వినాయక నిమజ్జనంలో నిబంధనలు యధాతథం

### స్పష్టం చేసిన తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్,సెప్టెంబర్8 ఈ ఏడాది వినాయక చవితి వేడుకల్లోనూ అవే ఉత్తర్వులు కొనసాగుతాయని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. నిబంధనల మేరకే నిమజ్జన్నం సాగుతుందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలను హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేయొద్దని గతేడాది తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. పీఓపీ విగ్రహాలను తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కొలనుల్లోనే నిమజ్జనం చేయాలని గతేడాది ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు ఇంకా అమల్లోనే ఉన్నాయని ధర్మాసనం పేర్కొంది.పీఓపీతో తయారు చేసిన విగ్రహాలపై నిషేధం ఎత్తివేయాలని తయారీదారులు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. మరోవైపు గతేడాది కోర్టు జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘించి హుస్సేన్ సాగర్‌లో పీఓపీతో తయారు చేసిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారని న్యాయవాది వేణుమాధవ్ కోర్టు దఅష్టికి తీసుకెళ్లారు. ఆధారాలతో కోర్టు ధిక్కరణ పిటిషన్ వేస్తే తగిన చర్యలు తీసుకుంటామని ధర్మాసనం పేర్కొంది. పీఓపీ విగ్రహాల తయారీపై నిషేధం ఎత్తివేయాలన్న పిటిషన్‌పై విచారణ సెప్టెంబరు 25కి వాయిదా వేసింది.

## విశాఖ ఉక్కుకు ముడి ఇనుము సరఫరా

### – కేంద్రమంత్రి జ్యోతిరాదిత్యకు జివిఎల్ లేఖ




విశాఖపట్టణం,సెప్టెంబర్8: విశాఖపట్నంలోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) అయిన విశాఖ స్టీల్‌కు బైలదిల్లా గనుల నుంచి త్వరగా ముడిసరుకు అందేలా చూడాలని ఎంపి జివిఎల్ కోరారు. ఛత్తీస్‌గఢ్‌లోని ఎన్ఎండిసికి చెందిన బచేలి, కిరండోల్ గనుల నుంచి ఇనుప ఖనిజం సరఫరాను త్వరగా పునరుద్ధరించాలని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను బిజెపి రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు అభ్యర్థించారు. ఆర్ఐఎన్ఎల్ ఆంధ్రప్రదేశ్‌లో అతి పెద్ద పారిశ్రామిక సంస్థ అని, దాని పనితీరు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని పేర్కొన్నారు. ఆర్ఐఎన్ఎల్ పని తీరు విశాఖపట్నం, చుట్టుపక్కల లక్షలాది కుటుంబాల జీవనోపాధిపై ప్రభావం చూపుతుందని ఎంపీ జీవీఎల్ నరసింహారావు పేర్కొన్నారు. అంతకుముందు తన అభ్యర్థనలు, పార్లమెంటరీ ప్రస్తావనల ఆధారంగా బ్యాంకుల నుంచి వర్కింగ్ క్యాపిటల్ రూపంలో ఆర్ఐఎన్ఎల్‌కు కొంత ఉపశమనం కలిగించినందుకు ఉక్కు మంత్రికి ఎంపి జివిఎల్ కృతజ్ఞతలు తెలిపారు. ఉక్కు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మరో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్ఎండిసి లిమిటెడ్ నుండి ఇనుప ఖనిజం సరఫరాకు సంబంధించి ఆర్ఐఎన్ఎల్ ఎదుర్కొంటున్న సమస్యను ఎంపి జివిఎల్ హైలైట్ చేశారు. ఖీఎఔఒ ప్రారంభం నుండి, ఔఓఆఅ కొన్ని నెలల క్రితం వరకు ఛత్తీస్‌గఢ్‌లోని బైలడిల్లా గనుల నుండి ఇనుప ఖనిజాన్ని సరఫరా చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

బచేలి, కిరండోల్ గనులు విశాఖపట్నానికి 560 కిలోమీటర్ల సమేపంలో సమీపంలో ఉత్తమ నాణ్యతతో ఉన్నాయని జీవీఎల్ పేర్కొన్నారు. బచేలి, కిరండోల్ గనుల నుండి చాలా ఇనుప ఖనిజం ప్రైవేట్ ఉక్కు ఉత్పత్తిదారులకు సరఫరా చేయబడుతోంది కాబట్టి, విశాఖపట్నం నుండి 900 కి.మీ కంటే ఎక్కువ దూరంలో ఉన్న కర్నాటకలోని గనుల నుండి ఎక్కువ ఇనుము ధాతువు అవసరాలను పొందాలని ఔఓఆఅ ఇప్పుడు ఖీఎఔఒని కోరింది. దీని కారణంగా, రవాణా నిమిత్తం టన్నుకు దాదాపు రూ.800 ఖర్చవుతుందని జీవీఎల్ లేఖలో పేర్కొన్నారు.

ప్రస్తుతం ఆర్ఐఎన్ఎల్ కేవలం నాలుగు రోజుల ఇనుప ఖనిజంతో నడుస్తోందని, అయితే ప్లాంట్‌కు రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లను ఆపరేట్ చేయడానికి కనీసం 10 రోజుల స్టాక్ అవసరమని, మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లను ఆపరేట్ చేయడానికి 15 రోజుల స్టాక్ అవసరమని ఎంపీ జీవీఎల్ తన ఆందోళనను తెలియచేశారు.

ఆర్ఐఎన్ఎల్, ఎన్ఎండిసి రెండూ ఉక్కు మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్నందున, ఎంపి జివిఎల్ నరసింహారావు సింధియా జోక్యం చేసుకుని ఛత్తీస్‌గఢ్‌లోని బచేలి, కిరండోల్ గనుల నుండి ఇనుప ఖనిజం సరఫరాను తిరిగి ప్రారంభించాలని ఎన్ఎండిసికి సూచించాలని కోరారు.సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజ్ గా, మరొకరిద్వారా ప్రిఫరెన్షియల్ ట్రీట్‌మెంట్ ఉండాలి కానీ, ప్రైవేట్ స్టీల్ ఉత్పత్తిదారులతో పోల్చితే ప్రతికూల వివక్ష కాదని ఎంపీ జీవీఎల్ అభిప్రాయపడ్డారు.

## చంద్రయాన్ 3 గ్రాండ్ సక్సెస్..

### సౌదీ అరేబియా నుండి రూ. 33 వేల కోట్ల ఆర్డర్




3: చంద్రయాన్ 3 చంద్రునిపై విజయవతంగా ల్యాండ్ అయినప్పటి నుండి దానికి సహకరించిన కంపెనీలు వెలిగిపోతున్నాయి. ఇవి ఈ మిషన్‌లో గణనీయంగా దోహదపడ్డాయి. అందులో ఒకటి ఇంజనీరింగ్, నిర్మాణ సంస్థ %ూడు% అంటే లార్సెన్ %ఱ% టూబ్రో. ఇది ఇప్పుడు ప్రపంచంలోని మూడవ అతిపెద్ద కంపెనీ అయిన సౌదీ అరామ్‌కో నుండి పెద్ద ఆర్డర్‌ను పొందింది. కంపెనీకి రెండు ఆర్డర్లు వచ్చాయి. వీరి విలువ 4 బిలియన్ డాలర్లకు పైగా అంటే 33 వేల కోట్ల రూపాయలు. ఈ వార్తల తర్వాత కంపెనీ షేర్లు రికార్డు స్థాయిలో పెరిగి 52 వారాల గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. మార్కెట్ ముగిసేలోపు కంపెనీ షేరు 4.55 శాతానికి ఎగసింది.లార్సెన్ %ఱ% టూబ్రో లిమిటెడ్ సౌదీ అరామ్‌కో నుండి సుమారు4 బిలియన్ (రూ. 332.6 బిలియన్) విలువైన రెండు ఆర్డర్‌లను పొందింది. మిడిల్ ఈస్ట్ ఎకనామిక్ డైజెస్ట్‌సెప్టెంబర్ 7న %ూడు% సౌదీ అరామ్‌కో జఫురా అన్ కన్వెన్షనల్ గ్యాస్ ప్రొడక్షన్ ప్రాజెక్ట్ రెండవ విస్తరణ దశలో భాగంగా రెండు ఇంజనీరింగ్, సేకరణ, నిర్మాణ ఆర్డర్‌లను పొందినట్లు నివేదించింది. సౌదీ అరామ్‌కో తూర్పు ప్రావిన్స్‌లో 110 బిలియన్ డాలర్ల జఫురా గ్యాస్ ప్రాజెక్టును ప్లాన్ చేస్తుంది.కి గ్యాస్ ప్రాసెసింగ్ ప్లాంట్, దాని ప్రధాన ప్రక్రియ యూనిట్, జఫురా సంప్రదాయేతర గ్యాస్ ఉత్పత్తి ప్రాజెక్ట్ కోసం గ్యాస్ కంప్రెషన్ యూనిట్ నిర్మాణ బాధ్యతలు అప్పగించబడ్డాయి. గ్యాస్ ప్రాసెసింగ్ ప్లాంట్, దాని ప్రధాన ప్రక్రియ యూనిట్ నిర్మాణం కోసం మొదటి ఒప్పందం %వి%2.9 బిలియన్లు లేదా దాదాపు రూ. 24,000 కోట్లుగా అంచనా వేయబడింది. గ్యాస్ కంప్రెషన్ యూనిట్ల నిర్మాణం కోసం రెండవ ఒప్పందం 1 బిలియన్ డాలర్లు అంటే 8320 కోట్లు.ఈ ఆర్డర్ సమాచారం తర్వాత, కంపెనీ షేర్లలో విపరీతమైన బూమ్ కనిపించింది. 52 వారాల గరిష్ఠ స్థాయికి చేరుకుంది. బీఎస్ఈ డేటా ప్రకారం కంపెనీ షేరు 4.26 శాతం లాభంతో రూ.2847.05 వద్ద ముగిసింది. ట్రేడింగ్ సెషన్‌లో, కంపెనీ స్టాక్ 4.55 శాతం లాభపడింది. షేరు 52 వారాల గరిష్ఠ స్థాయి రూ.2854.95కి చేరుకుంది. కంపెనీ షేరు ఒక రోజు ముందు రూ.2730.60 వద్ద ముగిసింది. ఉదయం రూ.2722.15 స్వల్ప పతనంతో ప్రారంభమైంది. మరోవైపు కంపెనీ మార్కెట్ క్యాప్ కూడా రూ.16368 కోట్లకు పైగా పెరిగింది. కంపెనీ ఎంక్యాప్ రూ.4 లక్షల కోట్లు దాటింది.

## జోరుగా పంది మాంసం విక్రయాలు



బాల్కొండ: ప్రస్తుత మక్క చేనుల్లో కంకులు విత్తు పోసుకునే దశలో అధికంగా ఉండడంతో వీటిని తినేందుకు అడవి పందులు గుంపులుగా వస్తున్నాయి. దీన్ని ఆసరాగా చేసుకుంటున్న వేటగాళ్లు అడవి పందులను వేటాడుతున్నారు .కొందరు వలలతో, మరికొందరు విద్యుత్‌షాక్‌లతో వాటిని చంపుతున్నారు. అలా చంపిన వాటిని గ్రామాల్లో రోడ్లపై కిలోకు రూ. 200 చొప్పున విక్రయిస్తున్నారు. వేటగాళ్ల ఉచ్చులో అడవి పందులే కాదు.. పల్లెల్లో ప్రజలు కూడా చిక్కుతున్నారు. పంది మాంసం తింటే ప్రమాదాలు అని తెలిసినా నిర్వాహకులు పంది మాంసాన్ని విచ్చల విడిగా విక్రయిస్తున్నారు. వీటిపై దృష్టి పెట్టాల్సిన ఆహార భద్రత అధికారులు పత్తా లేకుండా పోతున్నారు. గ్రామాల్లో మేక మాంసాలనే తనిఖీ చేయని అధికారులు, ఇక వీటిపై ఎలా పట్టించుకుంటారని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.అడవి పంది మాంసం ముసుగుల్లో ఊర పందుల మాంసాన్ని విక్రయిస్తున్నారు. వీటిని తిన్న అనేక మంది గతంలో అవస్థలు ఎదుర్కొన్నారు. ముళ్లపంది, నక్క, కుక్కల మాంసాన్ని సైతం విక్రయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలా గ్రామాల్లో నిత్యం ఏదో ఒక చోట జంతు మాంసాలను విక్రయిస్తున్నారు. తక్కువ ధరకు వస్తుందని కొందరు కొనుగోలు చేసూప్త తమ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. ఇకనైనా ఆహార భద్రత, ఉన్నత అధికారులు స్పందించి వీటి నివారణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## తుపాకితో కాల్చుకుని హోంగార్డు ఆత్మహత్య

కర్నూలు,సెప్టెంబర్8 హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్య కర్నూలు జిల్లాలో కలకలం రేపింది. తుపాకితో కాల్చుకుని హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ ఆత్మహత్య చేసుకున్నాడు. సత్యనారాయణ లోకాయుక్త కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు.కాగా ఇవాళ ఉదయం కార్యాలయంలోని బాత్ రూమ్ లో ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్య కు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రాష్ట్రపతి విందుకు ఆహ్వానం అందని ఖర్గే



న్యూఢిల్లీ,సెప్టెంబర్8 రాష్ట్రపతి శనివారం ఆతిథ్యమిస్తున్న జి20 విందు సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు ఆహ్వానం అందలేదు. ఈ విషయాన్ని ఆయన పార్టీ కార్యాలయ వర్గాలు శుక్రవారం తెలిపాయి. మాజీ ప్రధానులు మన్మోహన్ సింగ్, హెచ్‌డి దేవెగౌడలకు ఆహ్వానం అందినట్లు తెలిసింది. ఈ విందు సమావేశానికి అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ జి20 ఆహ్వాన పత్రికలో ఇండియాకు బదులుగా భారత్ అని ప్రస్తావించడం పెద్ద వివాదాన్నే సృష్టించింది. అధికారి ఆహ్వానాలలో మొదటి సారి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా బదులుగా ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని పేర్కొనడం సంచలనం సృష్టించింది.

## హోంగార్డులను బానిసలుగా చూస్తున్నారు: కూనంనేని



హైదరాబాద్,సెప్టెంబర్8హోంగార్డులను పోలీసు అధికారులు పని మనుషుల్లా వాడుకుంటు న్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. వారిని బానిసలుగా చూస్తున్నారని మండిపడ్డారు. శ్రమదోపిడీకి ఇవారు గురవుత న్నారు. హోంగార్డు రవీందర్ ఆత్మహత్య చేసుకోలేదని.. ప్రభుత్వమే హత్య చేసిందన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో కూనంనేని మాట్లాడారు. హోంగార్డులను ప్రభుత్వం రెగ్యులర్ చేసి వారిని అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రవీందర్ కుటుంబానికి రూ.50లక్షల పరిహారం ఇవ్వాలన్నారు. అతడి భార్య సంధ్యకు తగిన న్యాయం చేయాలని కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులన పంపిణీ

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



రాయపర్తి న్యూస్ సెప్టెంబర్ 8
శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి %డ% ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చిక్కుల పంపిణీ రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మైలారం గ్రామంలో ఇటీవల ప్రవేట్ హాస్పిటల్లో చికిత్స పొందగా ఆయన ఖర్చులలో తెలంగాణ రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులైన గ్రామ ప్రజలకు జడ్పిటిసి రంగు కుమారస్వామి గౌడ్ చెక్కులు పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ లేతాకుల సుమతి యాదవ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి గాడి పెల్లి వెంకన్న, రైతు కోఆర్డినేటర్ లేకాకుల మాధవరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ గబ్బెట యాకయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గూడెల్లి వెంకన్న, పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, గాడి పెల్లి రాములు, బోయిని పెద్దులు, చిర్ర బిక్షపతి, చిర్ర రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



రంగసాయిపేట న్యూస్ సెప్టెంబర్ 8 తనపై నమ్మకంతో వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రెండవసారి ప్రకటించడం పట్ల కృతజ్ఞతతో మరియు దుబాయ్ పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకొని హైదరాబాద్ కు విచ్చేసిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఐటి మరియు పురపాలన శాఖ మంత్రి కేటిఆర్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కి శుభాకాంక్షలు తెలిపారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కేటిఆర్ వరంగల్ తూర్పు నియోజకవర్గ అభ్యర్థిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ను ప్రకటించడం పట్ల మరియు దుబాయ్ పర్యటనకు వెళ్లి తెలంగాణ కు భారీ పెట్టుబడులు తీసుకోని రావడానికి కృషి చేసి విజయవంతంగా పర్యటన ముగించుకుని హైదరాబాద్ కు విచ్చేసిన మంత్రి కేటీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్... ప్రజా ఆశీర్వాదం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి కెసిఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తు ప్రజాసేవలో ముందుంటానని ఎమ్మెల్యే నరేందర్ తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన



ంగల ఘనపూర్ సెప్టెంబర్ 7
లింగాల గణపురం మండలంలో పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు ధరల పెరుగుదలపై సిపిఎం ఆధ్వర్యంలో లింగలగణపురం మండల కేంద్రములో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజావేదిక విధానాలకు నిరసనకు సిపిఎం మండల కమిటీ సభ్యులు తూటి.దేవదానం గోసంగి. శంకరయ్య మబ్బు. ఉపలయ్య మబ్బు. వెంకటేష్ రాపోలు. సమ్మయ్య కడారి.శ్రీను నల్ల. కుమార్ గుగిల్ల. సుధాకర్ కోపుల్ల. ఉప్పలయ్య పాలమకుల. రవి కరుకోపుల. యక్కన్న లగాల.రమేష్ నిల.రమేష్ గోసంగి.సందీప్ పాల్గొని మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేయడం లేదని విమర్శించారు.
ప్రజలపై ధరల భారాన్ని మోపి కార్పొరేట్.శక్తులకు దోచిపెడుతుందని తీవ్రంగా మండిపడ్డారు. సామాన్య మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితుల నేపథ్యంలో తక్షణమే అనుకూల విధానాలు చేపట్టాలని కోరారు. నిత్యావసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలని విద్య వైద్య సౌకర్యాలను ప్రజలకు ఉచితంగా అందించాలన్నారు. ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కొడ్లను రద్దు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులనుపర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు

# బీర్ల ఐలయ్య సమక్షంలో సుద్దాల గ్రామం నుండి కాంగ్రెస్ లోకి చేరిన 30 దళిత కుటుంబాలు




న్యూస్ సెప్టెంబర్ 8 ఆలేరు నియోజకవర్గం గుండాల మండలంలలోని సుద్దాల గ్రామంలో 40మంది దళిత కుటుంబాలు ఉంటె కేవలం మూడు కుటుంబాలకు దళిత బంధు ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని యదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బీర్ల ఐలయ్య సమక్షంలో బిఅరెస్ పార్టీ కి చెందిన సుమారు 30 దళిత కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సమావేశంలో దళిత సోదరులు మాట్లాడుతూ మేము బిఅరెస్ పార్టీ లోనే ఉన్నామని కానీ వారికి దగ్గరున్న,పైరవీలు చేసుకున్న వారికే దళిత బంధు ఇచ్చారని ఆరోపించారు.వీరు చేస్తున్న రాజకీయం చూడలేక,పార్టీ లో ఉన్న జరిగే మోసాలను చూడలకే బిఅరెస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి బీర్ల ఐలయ్య సమక్షంలో చేరామని అన్నారు.ఈ సారి బీర్ల ఐలయ్య గారిని ఎమ్మెల్యే గా గెలిపించుకుంటామని తెలిపారు.కాంగ్రెస్ లోకి చేరినవారిలో మబ్బు యాదగిరి,బద్దుల ఎల్లయ్య,మబ్బు పెద్ద యాదయ్య,ఎర్రబాష,తుంగ నవీన్ కుమార్,మబ్బు నరేష్, ఎర్ర నరసింహ,ఎర్ర నరసింహ,ఎర్ర సమ్మయ్య,బత్తుల మల్లయ్య,మబ్బు మహేష్,మబ్బు లక్ష్మీ నరసయ్య ,మబ్బు లక్ష్మమ్మ,మబ్బు గోపాలు,నక్క రాములు,గడ్డం వెంకటయ్య,ఎర్ర శ్రీను,గురుకు నరసింహ,కట్కూరు చంద్రయ్య, మబ్బు నరసింహ,పొదల నరసయ్య,మబ్బు ఉమేష్, నక్క యాదమ్మ,మబ్బు మాతయ్య,బత్తుల సోమక్క,బత్తుల కృష్ణమ్మ,మబ్బు లక్ష్మి,మబ్బు శోభ,గడ్డంనాంశారమ్మ,గడ్డం అనిత తదితరులు కాంగ్రెస్ లోకి చేరారు.

## నియోజకవర్గ యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ



పాలకుర్తి న్యూస్ సెప్టెంబర్ 8 నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదంతో కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం కేవలం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయింది తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి, గద్దెనెక్కిన కేసీఆర్ కుటుంబంలో మాత్రమే ఉద్యోగాలు వచ్చాయ తప్ప , తెలంగాణలో ఒక నిరుద్యోగి కూడా ఉద్యోగం రాలేదన్నారు %ఖ+ ॅశీ్రా+% ఉచిత విద్య ఇస్తామని, నిరుద్యోగులకు 3016 ఇస్తామని చెప్పి ఈ ఒక్కరికి కూడా ఇవ్వలేదు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాల జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం యువత కోసం యూత్ కమిషన్ ఏర్పాటు చేసి పది లక్షల మంది లేని రుణాలు అందజేస్తాం చదువుకునే ప్రతి విద్యార్థికి ఉన్నత విద్య కోసం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ అందజేస్తాం కావున రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి ప్రజల ముఖ్యంగా ఆశీర్వాదంతో గెలిచిన తరువాత,నాకు వచ్చే జీతాన్ని కూడా పాలకుర్తి ప్రజల సేవకే అని వారన్నారు

## నిరుపేదలకు వరం- ముఖ్య మంత్రి సహాయ నిధి - మంత్రి కొప్పుల



పెద్దపల్లి న్యూస్ సెప్టెంబర్ 8 ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 44 మందికి 13 లక్షల రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎంపీపీ సింగల్ విండో చైర్మన్ ముత్యం ముత్యాల బలరాం రెడ్డి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు జెడ్పిటిసి ఎంపీటీసీలు సర్పంచులు సింగిల్ విండో డైరెక్టర్లు వాడ మెంబర్లు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు
ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న పేదలకు ముఖ్యమంత్రి కెసిఆర్ వారి కుటుంబానికి తాను అండగా ఉన్నానంటూ ఒక అన్నగా, ఒక తమ్మునిగా, ఒక పెద్ద కొడుకుగా తన వంతు సహాయ సహకారాన్ని ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఆ కుటుంబాలకు ఆసరా ఇవ్వడం ద్వారా ఆ కుటుంబాలకు కొంత మేర ఆర్థిక పరిస్థితులు మెరుగు పడతాయి అని చెప్పారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమివేడుకలు అంగరంగ వైభవంగా




సఫిలగూడ న్యూస్ సెప్టెంబర్ 8 మౌలాలిలోని ఎం జె కాలనీలో బాలగోకులం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అం గరంగ వైభవంగా జరిగాయి. చిన్నపి ల్లలు చిన్ని కృష్ణుడు మరియు గోపికల వేషధారణతో కాషాయం జండా చేతిలో పట్టుకొని ఎంజే కాలనీ వీధుల గుండా శోభాయాత్ర చేశారు. శ్రీకృష్ణ నామస్మరణతో ఎంజే కాలనీ, గాయత్రి నగర్ వీధులన్ని మారుమోగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మౌలాలి కార్పొరేటర్ దంపతులు సునీత చంద్రశేఖర్ యాదవ్ గారు విచ్చేసి ప్రపంచానికి గురువైన శ్రీకృష్ణుడి పుట్టినరోజు వేడుకలు ఇంత వైభవంగా మౌలాలి లో జరగడం ఈ కార్యక్రమానికి తాను హాజరు కావడం ఎంతో అదృష్టం అని కార్పొరేటర్ గారు చెప్పారు. బాలకృష్ణులు వుట్టి కొదుతుంటే ఆద్యంతం చూసారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ అనిమిరెడ్డి



రాయపర్తి న్యూస్ సెప్టెంబర్ 8 శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి %డ% ఆర్డబ్ల్యూఎస్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండల ఎంపీపీ జీనుగు అనిమి రెడ్డి పాలకుర్తి ఎంపీపీ నల్ల నాగిరెడ్డి కూతురు మమత-శ్రీకర్ రెడ్డి వివాహం హనుమకొండ సత్యసాయి కన్వెన్షన్ మడికొండ ఫంక్షన్ హాల్లో జరగగా వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఎంపీపీ అనిమిరెడ్డి అక్షింతలతో పసుపు కుంభలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మంత్రి దయాకర్ రావు పిఏ మార్గం సారంగం, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు జాజు నాయక్, మండల పార్టీ నాయకులు కార్దూరి రత్నాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సద్వినిగించుకోవాలి

ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత లైసెన్స్ మేళా



రాయపర్తి న్యూస్ సెప్టెంబర్ 8 శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్సు మేళను మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా విజయవంతంగా నడుస్తున్నది. శుక్రవారం మండలం లోని కాట్రపల్లి, జగన్నాథ పల్లి, గ్రామాలకు చెందిన సుమారు 200 మంది యువతకు లెర్నింగ్ లైసెన్స్ లు ఇవ్వడం జరుగుతున్నది. లైసెన్స్ కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి ఉచిత మధ్యాహ్న భోజనం ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజన సదుపాయాలు కూడా అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, సర్పంచ్ గూడెల్లి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మండల శ్రీధర్, పార్టీ నాయకులు నాగపూరి సోమన్న, గాడి పెల్లి రవి, ప్రోగ్రాం ఇన్చార్జిలు అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్ల స్వామి, సత్తూరి నాగరాజు, సాయికిరణ్, ఎండి ఖలీల్, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటర్ వివరాలు పక్కగా ఉండాలి

ఏఆర్ ఓ/ జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా



రంగ సాయి పేట న్యూస్ సెప్టెంబర్ 8
వరంగల్ నగరంలో ప్రతి ఓటర్ వివరాలు పక్కగా ఉండాలని ఏఆర్ ఓ/ జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హల్ లో 106 నియోజకవర్గంలోని వరంగల్, ఖిలా వరంగల్ ఏ ఈ ఆర్ ఓ లు, బిఎల్ ఓ సూపర్వై జర్లతో ఓటరు జాబితాలోని ఏఎస్ డి పై పై తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జారీచేసిన ఎస్ ఎస్ ఆర్ లో నియోజక వర్గంలోని ఓటరు జాబితాలలోని బి ఎల్ ఓ ల ద్వారా చేసిన పరిశీలించి ఏ ఎస్ డి, ల పరిశీలన చేసి రిమార్క్ లతో కూడిన చెక్ లిస్ట్ జాబితాను వెంటనే అందజేయా ల్సిందిగా సూచించారు. ఒకే వ్యక్తి రెండు అంతకు మించి వేరువేరు పోలింగ్ కేంద్రాలలో నమోదైనట్లుగా ఉన్నట్లయితే అందులో ఓటరు నిర్ణయం మేరకు ఒక్క పోలింగ్ కేంద్రం పరిదిలో ఓటరుగా ఉంచి మిగిలిన స్థానాలనుండి తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో బల్దియా సెక్రటరీ విజయలక్ష్మి, సీఎం హెచ్ ఓ రాజేష్, వరంగల్, ఖిలా వరంగల్, తహశీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు, బి ఎల్ ఓ సుపర్వైజర్లు, తదితరులు పాల్గోన్నారు

# రష్యా, ఉక్రెయిన్ విషయంలో

# భారత్ నిర్ణయం సరైనదే

## భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

న్యూఢిల్లీ,సెప్టెంబర్8 రష్యా, ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధం ఇంకా కొనసాగుతునే ఉంది. ఇప్పటికీ ఎక్కడో ఓ చోట బాంబుల వర్షం కురుస్తూనే ఉంది. అయితే ఈ రెండు దేశాల మధ్య జరుగుతున్నటువంటి యుద్ధం విషయంలో ఇండియా ప్రదర్శించిన తీరుపై భారత మాజీ ప్రధానీ మన్మోహన్ సింగ్ తన స్పందనను తెలియజేశారు. ఈ యూద్ధం విషయంలో భారత్ చూపించిన స్వతంత్ర వైఖరీ సరైనదేనని సమర్థించారు. సార్వభౌమత్వం, దేశ ఆర్థిక ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి భారత్ చాలా మంచి పని చేసిందని ప్రశంసించారు. అలాగే ఇదే సమయంలో శాంతిని నెలకొల్పే ఆవశ్యకతను ప్రస్తావించినట్లు తెలిపారు. అయితే ఓ ఇంగ్లీష్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మన్మోహన్ సింగ్ ఈ విధంగా మాట్లాడారు. అలాగే ఇండియా జీ20 సదస్సుకు సారథ్యం వహిస్తుండటంపై కూడా ఆయన తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. నా జీవిత కాలంలో ఇండియాకు జీ20 సారథ్య బాధ్యతలు రావడం ఆనందంగా ఉందని తెలిపారు. జీ 20 దేశాధినేతలకు ఇండియా ఆతిథ్యం ఇవ్వడాన్ని నేను చూస్తున్నానని.. అలాగే భారత పాలన నిర్మాణంలో విదేశాంగ



విధానం చాలా కీలకమైనదని చెప్పారు. అయితే ఇది ప్రస్తుతం పార్టీల స్వప్రయోజనాలకు కీలకమైన అంశంగా మారిపోయినట్లు వివరించారు. అయితే తన హయంలో పార్టీ రాజకీయాల కంటే విదేశాంగ విధానానికే అత్యధిక ప్రాధాన్యం ఉండేదని పేర్కొన్నారు. అలాగే ఈ దౌత్యం విషయంలో పార్టీ రాజకీయాలకు వాడుకునే విషయంలో సంయమనం పాటించడం ముఖ్యమని అన్ని రాజకీయ పార్టీలకు ఆయన సూచనలు చేశారు. అలాగే రష్యా, ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణలపై భారత్ స్పందన గురించి మాట్లాడుతూ.. రెండు లేదా అంతకంటే ఎక్కవ దేశాల మధ్య ఘర్షణ జరుగుతున్నప్పుడు ఏదో ఒకదానికి మద్ధతుగా ఉండటం దేశాలకు చాలా కష్టమైన విషయం.అయితే ఈ విషయంలో దేశ సార్వభౌమత్వం, ఆర్థిక ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తూ.. ఇండియా తీసుకున్న వైఖరీ సరైనదేనని తాను భావిస్తున్నట్లు చెప్పారు. సైనిక ఘర్షణను పరిష్కరించే వేదికగా జీ20ని ఎప్పుడూ కూడా పరిగణించలేదని చెప్పారు. అయితే భద్రతాపరంగా ఉన్నటువంటి విభేదాలను పక్కన పెట్టి వాతావరణ మార్పులు, అసమానతలు, అంతర్జాతీయ వాణిజ్యంలో నమ్మకాన్ని నెలకొల్పే అంశాలపై ఈ జీ20 వేదిక దృష్టి పెట్టడం ముఖ్యమని తెలిపారు. అలాగే భారత సరిహద్దుల పరిరక్షణకు సంబంధించి ప్రధాని మోదీ అధ్యక్షతన ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ఇలాంటి విషయంలో తాను ఎటివంటి సలహాలు ఇవ్వడానికి ఇష్టం లేదని చెప్పారు. అలాగే 2008లో చంద్రయాన్ పేరిట ప్రారంభమైన అంతరిక్ష ప్రయోగాలు సరికొత్త శిఖరాలకు చేరుకోవడం గర్వంగా ఉన్నట్లు తెలిపారు.

# ఏఐలో ఇండియాని అగ్రగామిగా నిలుపుతాం!

## జియో ప్లాట్‌ఫారమ్స్, ఎన్విడియా పార్ట్‌నర్‌షిప్‌పై ముఖేష్ అంబానీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్8 జియో ప్లాట్‌ఫారమ్స్, దేశంలోని అతిపెద్ద కంపెనీలలో ఒకటైన రిలయన్స్ ఇండస్ట్రీస్) అనుబంధ సంస్థ. ఎన్విడియా అనే కంపెనీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ప్రొడక్ట్స్ తయారు చేస్తుంది. ఈ రెండు కంపెనీలు కలిసి భారత్‌లో కొత్త %ూ×% క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని నిర్మించనున్నట్లు తాజాగా ప్రకటించాయి. కొత్త ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ టెక్నాలజీతో అందుబాటు లోకి వస్తుంది. ఇది ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన %ూ×% ప్లాట్‌ఫారమ్‌లలో ఒకటిగా నిలవనుంది. ఈ రెండు కంపెనీల భాగస్వామ్యం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో భారతదేశాన్ని అగ్రగామిగా మార్చడానికి, సామాజిక సవాళ్లను పరిష్కరించడానికి %ూ×%ని వినియోగించడానికి వీలు కల్పిస్తుంది. భారతదేశం అంతటా రీసెర్చర్లు, డెవలపర్లు, స్టార్టప్‌లు, ఏఐ ప్రాక్టీషనర్స్, సైంటిస్టుల సహా చాలామందికి కొత్త %ూ×% క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అందుబాటులో ఉంటుంది. ఇది వారికి %ూ×% అప్లికేషన్లను త్వరగా, సురక్షితంగా, ఎనర్జీ ఎఫిషియన్సీతో రన్ చేయగల పవర్‌ఫుల్ కంప్యూటింగ్, హై-స్పీడ్, సెక్యూర్ క్లౌడ్ నెట్‌వర్కింగ్‌కు యాక్సెస్ ఇస్తుంది. హెల్త్‌కేర్, అగ్రికల్చర్, మ్యానుఫ్యాక్చరింగ్ సహా వివిధ పరిశ్రమల కోసం %ూ×% సొల్యూషన్స్ అభివృద్ధి చేయడానికి, రన్ చేయడానికి దీనిని ఉపయోగించవచ్చు. %ూ×% క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంటే %ూ×% అప్లికేషన్లను రన్ చేయడానికి ఉపయోగించే పవర్‌ఫుల్ కంప్యూటర్స్ నెట్‌వర్క్. భారత్ సరికొత్త %ూ×% క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో %ూ×% చాట్‌బాట్స్‌ను డెవలప్ చేయడం, కొత్త ఔషధాలను కనుగొనడం, వాతావరణ మార్పులను పరిశోధించడం వంటి వివిధ ముఖ్యమైన



ప్రాజెక్ట్‌లపై తన పనిని మరింత వేగవంతం చేసుకోగలదు. %ూ×% మోడల్స్‌ను రూపొందించడానికి, రన్ చేయడానికి అవసరమైన హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌ను %చీఎ×ణ×ూ% కంపెనీ జియోకు అందిస్తుంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మేనేజ్ చేయడం, కస్టమర్లకు యాక్సెస్‌ను అందించడం వంటి బాధ్యతలను జియో నిర్వర్తిస్తుంది.ఇండియా చాలా డేటా ఉన్న దేశం నుంచి స్ట్రాంగ్ టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో కూడిన దేశంగా మారుతోంది. %చీఎ×ణ×ూ%తో కుదుర్చుకున్న ఈ పార్ట్‌నర్‌షిప్ ఈ వృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లే కంప్యూటింగ్, టెక్నాలజీ సూపర్ సెంటర్లను నిర్మించడంలో మాకు సహాయపడుతుంది. భారత డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌ను వేగవంతం చేయడానికి జియో కృషి చేసినట్లే ఇదీ కీలక పాత్ర పోషిస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో అగ్రగామిగా మారడానికి ఈ భాగస్వామ్యం భారత్‌కు వీలు కల్పిస్తుందని నేను విశ్వసిస్తున్నాను.' అని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ చైర్మన్ %ఆ% మేనేజింగ్ డైరెక్టర్ ముఖేష్ అంబానీ పేర్కొన్నారు. 'భారతదేశంలో ప్రతి ఒక్కరికీ అత్యాధునిక సాంకేతికతలను అందుబాటులోకి తీసుకురావాలని %జీఅశీ% లక్ష్యంగా పెట్టుకుంది. %చీఎ×ణ×ూ%తో మా భాగస్వామ్యం ఈ లక్ష్యం దిశగా ఒక పెద్ద ముందడుగు. %చీఎ×ణ×ూ%తో కలిసి, మేం భారతదేశం కోసం సురక్షితమైన, స్థిరమైన, రిలవెంట్ %ూ×% క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మిస్తాం. ఈ ప్లాట్‌ఫారమ్ హెల్త్‌కేర్, ఎడ్యుకేషన్ , ఎంటర్‌ప్రైజ్ వంటి రంగాలలో %ూ×% ఆవిష్కరణను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మేం %ూ×%ని భారతదేశంలోని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంచాలనుకుంటున్నాం. తద్వారా దేశం %ూ×%లో అగ్రగామిగా మారడంలో మేం సహాయపడతాం.' అని రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్ చైర్మన్ ఆకాష్ అంబానీ పేర్కొన్నారు. 'భారతదేశంలో పవర్‌ఫుల్ %ూ×% సూపర్ కంప్యూటర్లను రూపొందించడానికి రిలయన్స్‌తో కలిసి పనిచేయడం సంతోషంగా ఉంది. భారతదేశంలో చాలా డేటా, టాలెంట్ స్కేల్ ఉన్నాయి. ఈ కొత్త మౌలిక సదుపాయాలతో, రిలయన్స్ దాని సొంత లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్‌ను రూపొందించగలుగుతుంది. దానితో ఇండియా మిగతా దేశాల ప్రజల కోసం %ూ×% అప్లికేషన్లు డెవలప్ చేయొచ్చు.' అని %చీఎ×ణ×ూ% వ్యవస్థాపకులు, %జఱూ% అయిన జెన్సన్ హువాంగ్ అన్నార

# ఖర్గేను జీ20కి

# ఆహ్వానించకపోవడంపై రాహుల్ ఫైర్

న్యూఢిల్లీ,సెప్టెంబర్8: దేశ రాజధాని దిల్లీలో జీ20 సదస్సు సందర్భంగా రాష్ట్రపతి ఏర్పాటు చేసిన విందుకు కాంగ్రెస్? అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆహ్వానించకపోవడంపై ఆ పార్టీ నేత రాహుల్? గాంధీ స్పందించారు. "ప్రతిపక్ష నేతను ఆహ్వానించకూడదని వారు(కేంద్ర ప్రభుత్వం) ముందే నిర్ణయించుకున్నారు. భారతదేశ జనాభాలో 60 శాతం మందికి నాయకులైన వారిని పట్టించుకోరు. అసలెందుకు వారు అలా చేస్తున్నారో ఒక్కసారి ప్రజలంతా ఆలోచించాలి" అని రాహుల్? అన్నారు. దేశంలోని దళితులు, గిరిజనులు, మైనారిటీలు.. దాడికి గురవుతున్నారని రాహుల్? గాంధీ ఆరోపించారు. భారతదేశ స్వరూపాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. అధికారం, సంపద కేంద్రీకృతం కావాలని బీజేపీ కోరుకుంటోందని రాహుల్? దుయ్యబట్టారు. "ఆర్టికల్? 370పై మా వాదన స్పష్టంగా ఉంది. మన దేశంలో ప్రతి ఒక్కరికీ భావవ్యక్తీకరణ స్వేచ్ఛ ఉంది. అందుకే తమ భావాలను తెలిపేందుకు అందరినీ అనుమతించాలని మేం అనుకుంటున్నాం. కశ్మీర్? అభివృద్ధి చెందాలని మేము కూడా కోరుకుంటున్నాం. అక్కడ శాంతి నెలకొనాలని భావిస్తున్నాం" అని రాహుల్? తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్య సంస్థలపై పూర్తిస్థాయి దాడి జరుగుతోందని.. అది అందరికీ తెలుసు అని రాహుల్? అన్నారు. వివక్ష, హింస విపరీతగా పెరుగుతోందని ఆరోపించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై కేంద్ర ప్రభుత్వ



వైఖరితో ప్రతిపక్షాలన్నీ ఏకీభవిస్తున్నాయిని తెలిపారు. భారత్?లో నవాబ్? కావడానికి.. విదేశీ శక్తుల సహాయం కోరుతూ రాహుల్? విదేశాలకు? వెళ్తున్నారని గతంలో బీజేపీ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఆ సమయంలో వారు చాలా ఆందోళన చెంది అలాంటి వ్యాఖ్యలు చేశారని రాహుల్? తెలిపారు. భారత్- ఐరోపా సంబంధాలు, మారుతున్న వాతావారణ పరిస్థితులు, ఆర్థిక సవాళ్లపై కొందరు ఐరోపా పార్లమెంటేరియన్లతో తాను ఫలప్రదమైన చర్చలు జరిపానని ఆయన చెప్పారు. అయితే, జీ-20 సమావేశాల వేళ రాహుల్ ఐరోపా పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. సెప్టెంబరు 9-10 తేదీల్లో దిల్లీ వేదికగా జీ-20 దేశాధినేతల సదస్సు జరగనుంది. పలు దేశాల అధినేతలు ఈ కీలక సమావేశంలో పాల్గొననున్నారు.

ఈ సమయంలో రాహుల్ విదేశాలకు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. గతంలోనూ ఆయన భారత్‌లో కీలక పరిణామాలు జరుగుతున్న వేళ.. విదేశాల్లో పర్యటించారు. దీంతో ఆయనపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.

# ఆగస్టు 12న ఆకాశంలో ఓ అరుదైన దృశ్యం

## భూమికి సమీపంగా రానున్న అరుదైన తోకచుక్క



న్యూఢిల్లీ,సెప్టెంబర్8 ఆకాశంలో ఓ అరుదైన తోకచుక్క భూమికి సమీపంగా రానుంది. నిషిమురా అనే ఈ తోకచుక్క సెప్టెంబర్ 12న ఆకాశంలో ఈశాన్యం దిక్కున దర్శనం ఇవ్వనుంది. ఈ తోకచుక్కను ఆగస్టు 12న జపాన్ శాస్త్రవేత్త హిడియో నిషిమురా తొలిసారి దీన్ని కనుగొన్నారు. ఇది కిలోమీటర్ పరిమాణంలో ఉంటుంది. భూమికి 80 మిలియన్ కిలోమీటర్ల దూరం నుంచి ఈ నెల 12న ఇది వెళ్లనుంది. ఉత్తరార్ధ గోళంలోని వారికి ఇది స్పష్టంగా కనిపిస్తుందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఇప్పుడు దీనిని మిస్సయితే మళ్లీ ఇప్పట్లోదీన్ని చూడలేరంటున్నారు

. ఎందుకంటే మళ్లీ 400 ఏళ్ల తర్వాతే ఇది భూమికి సమీపంగా వస్తుంది. నేరుగా కంటితో కాకుండా బైనాక్యులర్ సాయంతో దీన్ని స్పష్టంగా చూడొచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. ఆకాశంలో ఇది ఉన్న స్థానం దృష్టా నేరుగా కంటితో చూస్తే అస్పష్టంగా అనిపిస్తుంది. తెల్లవారుజాము సమయంలో, సూర్యోదయానికి అరగంట ముందు ఈశాన్య దిక్కున నింగివైపు చూస్తే ఈ తోక చుక్క కనిపిస్తుంది. సూర్యుడికి చేరువ అయ్యే కొద్దీ ఇది మరింత ప్రకాశవంతంగా మారుతుంది. కానీ, భూమి పైనున్న వారికి కనిపించదు. మంచి బైనాక్యులర్ సాయంతో కచ్చితమైన దిశలో చూస్తే ఇది కనిపిస్తుందని నాసా సెంటర్ ఫర్ నియర్ ఎర్త్ ఆబ్జెక్ట్స్ స్టడీస్ మేనేజర్ పాల్ చోడాస్ సూచించారు. సెప్టెంబర్ 17న సూర్యుడికి ఇది చేరువగా వెళుతుంది.

# ల్యూనార్ ఎక్స్‌ప్లోరేషన్ స్పేస్‌క్రాఫ్ట్ విజయవంతం

## జాబిల్లి చెంతకు స్నైపర్ మిషన్ ను పంపిన జపాన్



న్యూఢిల్లీ,సెప్టెంబర్8 ల్యూనార్ ఎక్స్‌ప్లోరేషన్ స్పేస్‌క్రాఫ్ట్‌ని జపాన్ విజయవంతంగా నింగిలోకి పంపింది.రాకెట్ ద్వారా మూన్ స్నైపర్ అనే మిషన్, చందమామపై దిగేందుకు దూసుకెళ్తోంది. వచ్చే సంవత్సరం ప్రారంభంలో.. అది చందమామపై దిగితే.. అలా దిగిన ఐదో దేశంగా జపాన్ నిలుస్తుంది. దక్షిణ జపాన్ లోని తనెగాషిమా స్పేస్ సెంటర్ నుంచి రాకెట్ దూసుకెళ్లినట్లు జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ (%జీూశూ%) తెలిపింది. రాకెట్ నుంచి స్మార్ట్ ల్యాండర్ ఫర్ ఇన్వెస్టిగేటింగ్ మూన్ (%ూూ×వీ%) అనే ల్యాండర్.. విజయవంతంగా అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. ఇది చందమామపై దిగాల్సి ఉంది. దీన్నే మూన్ స్నైపర్ అని కూడా అంటున్నారు.

చందమామపై 100 మీటర్ల స్థలంలో ఎక్కడో ఒక చోట ఈ స్నైపర్‌ని దింపాలని జపాన్ టార్గెట్ పెట్టుకుంది. 2024 ఫిబ్రవరిలో ఇది దిగుతుందని ఆశిస్తున్నారు. దీని కోసం జపాన్ రూ.831 కోట్లు ఖర్చు పెట్టింది. మన చంద్రయాన్-3 మిషన్‌కి అయిన ఖర్చు రూ.378 కోట్లు మాత్రమే. స్లిమ్ ల్యాండర్ ద్వారా జపాన్.. తాను కోరుకున్న చోట ల్యాండర్‌ని దింపాలని టార్గెట్ పెట్టుకుంది. దిగడానికి ఎక్కడ వీలుగా ఉందో అక్కడ కాకుండా.. ఎక్కడ దింపాలనుకుంటే అక్కడ దింపాలని భావిస్తోంది. ఇదో రిస్కీ ఆలోచనే. చందమామపై సాఫ్ట్ ల్యాండింగ్ చాలా కష్టం. మరి జపాన్ ఎలా చేస్తుందన్నది ఆసక్తికరం.వాతావరణం అనుకూలించకపోవడంతో.. 3 వారాలు ఆలస్యంగా ఈ మిషన్‌ని ప్రారంభించింది జపాన్. ప్రస్తుతం అనుకున్న ప్రకారమే స్లిమ్ పనిచేస్తోందని తెలిపింది.అమెరికా స్పేస్ ఏజెన్సీ నాసా (%చీూూూ%) 2024లో ఆర్టెమిస్ మిషన్ ద్వారా చందమామపైకి ఇద్దరు వ్యోమగాముల్ని పంపబోతోంది. తద్వారా మూన్ పరిశోధనలు మరింత జోరందుకోవడం ఖాయం.

# బెజవాడలో దారుణం...

బెజవాడ,సెప్టెంబర్8 బెజవాడలో దారుణం చోటు చేసుకుంది.19 ఏళ్ల కన్నకొడుకుని తల్లే కడతేర్చింది. అతి కిరాతకంగా పక్కా ప్లాన్‌తో హత్య చేసి ఆపై విషయం హైడ్రామా నడిపింది. ఆగస్టు నెలాఖరున చోటు చేసుకున్న ఈ దారుణ ఘటనలో పోలీసులు విచారణలో విస్తుపోయే విషయాలను బయటపెట్టారు.

చివరికి ఆ తల్లి కటకటాల పాలైంది. విజయవాడ చిట్టినగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ అమానుష ఘటన చోటు చేసుకుంది. 19 ఏళ్లు కనిపెంచినా తల్లే కొడుకుని కాటికి పంపింది. ఆ తర్వాత కొడుకు దేవా కుమార్ చనిపోయాడంటూ తల్లి మాధవి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇందు కోసం పెద్ద కథనే అల్లింది. ఫుల్‌గా మద్యం తాగి వచ్చిన దేవా..

ఇంట్లో ఉన్న మైనర్ చెల్లి, తల్లితో గొడవ పడ్డాడు. గ్యాస్ సిలిండర్ లీక్ చేసి.. ఇంటికి నిప్పు పెట్టి చంపేస్తానని బెదిరించాడు. దీంతో కొడుకుని ఇంట్లోనే వదిలేసి వెళ్లిపోయామని, తెల్లవారు జామున వచ్చి చూసేసరికి కొడుకు విగతజీవిగా మారాడని ఫిర్యాదులో పేర్కొంది. దాంతో అనుమాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే పోలీసుల విచారణలో అసలు వాస్తవాలు బయటపడ్డాయి. తల్లి ఆడిన డ్రామాతో పోలీసులే షాక్ అయ్యారు.

అది సాధారణ మరణం కాదని తల్లే హత్య చేసినట్లు తేల్చారు. కొడుకుపై ఫిర్యాదు చేసిన తల్లి అదే రోజు రాత్రి మైనర్ కూతురుతో పాటు మరో వ్యక్తితో కలిసి ఊపిరి ఆడకుండా హత్య చేసింది. చెడు వ్యసనాలకు బానిసైన కొడుకు తరుచు వేధింపులకు గురిచేస్తుండటంతో విసిగిపోయిన తల్లి.. పక్కా ప్లాన్ తో కొడుకుని కిరాతకంగా హత్య చేసింది. ఆ విషయం బయటపడకుండా ఎంత జాగ్రత్త పడ్డ చివరికి కటకటాల పాలవ్వక తప్పలేదు. తల్లి, కూతురుతో పాటు ముగ్గురిని అరెస్ట్ చేశారు పోలీసులు.




## గుడ్ న్యూస్.. ఎయిర్‌బస్‌లో భారీగా ఉద్యోగాలు

గ్లోబల్ ఏరోస్పేస్ మేజర్ ఎయిర్‌బస్ ( వచ్చే రెండేళ్లలో భారత్ నుంచి 2,000 మంది ఇంజనీర్లను నియమించుకోవాలని చూస్తోంది. తద్వారా సంస్థలో భారతీయ ఇంజనీర్ల మొత్తం సంఖ్యను 5,000కి తీసుకెళ్లాలని భావిస్తోంది.ఎయిర్‌బస్ ఇండియా ప్రెసిడెంట్, దక్షిణాసియా ఎండీ రెమి మెయిలార్డ్ మాట్లాడుతూ.. తాము భారత్‌ను కేవలం మార్కెట్‌గా మాత్రమే కాకుండా టాలెంట్ హబ్‌గా చూస్తున్నామన్నారు.కొత్త ఇంజనీరింగ్ కోర్సుఎయిర్‌బస్.. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సమక్షంలో వడోదరలోని గతి శక్తి విశ్వవిద్యాలయ (తో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఏరోస్పేస్ రంగంలో కొత్త ఇంజనీరింగ్ కోర్సును ప్రారంభించేందుకు ఈ ఒప్పందం మార్గం సుగమం చేసింది. గతి శక్తి విశ్వవిద్యాలయ భాగస్వామ్యంతో నైపుణ్యం కలిగిన




వర్క్‌ఫోర్స్‌ను అభివృద్ధి చేస్తామని, ఇది వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏరోస్పేస్ రంగానికి సేవలందించేందుకు భవిష్యత్తులో సిద్ధంగా ఉంటుందని మెయిలార్డ్ తెలిపారు.

# ఎకో-ఫ్రెండ్లీ పేపర్ బ్యాగ్ బిజినెస్..

## రూ.3 లక్షల పెట్టుబడితో రూ.ఏడు లక్షల రాబడి!

రొటీన్ జాబ్ లైఫ్ బోర్ కొట్టిందా..? కొత్తగా ఏదైనా బిజినెస్ ప్రారంభించాలను కుంటున్నారా..? తక్కువ పెట్టుబడి అవసరమయ్యే బిజినెస్ ఐడియా కోసం వెతుకుతున్నారా..?
ఇంకా చదవండి
%చీవషం%18 తెలుగు
%వీబ్ఝుశ్రీ ఖీబఅంం%: మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టేవారికి కీలకమైన సూచనలు..
పూర్తి వివరాలు
%వీబ్ఝుశ్రీ ఖీబఅంం%: మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టేవారికి కీలకమైన సూచనలు..
పూర్తి వివరాలుమ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడం ద్వారా పెట్టుబడిదారులు బాగా లాభపడ్డారు. దీంతో ప్రజలు మ్యూచువల్ ఫండ్స్ వైపు ఆకర్షితులవుతున్నారు. అయితే మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసే ముందు కొంత సమాచారంతో జాగ్రత్తగా ఉండటం అవసరం.
నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఎవరైనా మొదటిసారిగా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టబోతున్నట్లయితే, లార్జ్ క్యాప్ ఫండ్స్ వారి మొదటి ఎంపికగా ఉండాలి. ఉత్తమ మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌ను ఎంచుకునే ముందు జాగ్రత్త వహించాల్సిన ముఖ్యమైన విషయాలు ఏమిటి, దాని గురించిన సమాచారం ఇక్కడ ఉంది. ఇక్కడ పేర్కొన్న అంశాలను అర్థం చేసుకున్న తర్వాత, మీరు మ్యూచువల్ ఫండ్ పెట్టుబడికి మంచి ఎంపికను ఎంచుకోవచ్చు.(ప్రతీకాత్మక చిత్రం)

మ్యూచువల్ ఫండ్ కాలిక్యులేటర్లు కొంత కాలానికి మీ డబ్బు ఎలా పెరుగుతుందో తెలియజేస్తుంది. కానీ ఏ మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టడం వల్ల మీ డబ్బు పెరుగుతుందని వారు చెప్పరు. అందువల్ల, మార్కెట్ పరిశోధన చేసిన తర్వాత లేదా నిపుణులను సంప్రదించిన తర్వాత మాత్రమే వాటిలో పెట్టుబడి పెట్టాలి.(ప్రతీకాత్మక చిత్రం) మ్యూచువల్ ఫండ్స్ లో ఇన్వెస్ట్ చేసే వారు మార్కెట్ పై ఓ కన్నేసి ఉంచాలి.

స్టాక్ మార్కెట్ గరిష్ట స్థాయి నుండి 20 శాతం పడిపోయినట్లయితే, అప్పుడు లార్జ్ క్యాప్ నుండి




మిడ్ క్యాప్‌కు మారాలి. పెద్ద కంపెనీల షేర్లు 20-30 శాతం పడిపోతే.. చిన్న, మధ్య తరహా కంపెనీల షేర్లు 50-60 శాతం మేర పతనం కావడమే ఇందుకు కారణం.(ప్రతీకాత్మక చిత్రం) మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌ను సమీక్షిస్తున్నప్పుడు, మీరు మీ పెట్టుబడి లక్ష్యాన్ని అంటే ఆర్థిక




లక్ష్యాన్ని నిర్ణయించుకున్న తర్వాత మాత్రమే పెట్టుబడిని ప్రారంభించాలి. ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్‌లోని రిస్క్ మరియు మీ రిస్క్ టాలరెన్స్ మరియు ఆర్థిక లక్ష్యాన్ని చేరుకోవడానికి మీకు ఎంత సమయం ఉంది అనే విషయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత మాత్రమే మీరు ఆ మ్యూచువల్ ఫండ్‌ను ఎంచుకోవచ్చు.

మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టే ముందు, పెట్టుబడిదారు ఎంచుకున్న పథకం యొక్క ట్రాక్ రికార్డ్‌ను తనిఖీ చేయాలి. ఎంచుకున్న మ్యూచువల్ ఫండ్ స్థిరమైన దీర్ఘకాలిక పనితీరును అందించిందా లేదా గత కొన్ని సంవత్సరాలలో బలమైన పనితీరును అనుసరించి చెడు దశను చూసారా లేదా అనేది పెట్టుబడిదారు తెలుసుకోవాలి.మీ ఫండ్‌ను ఎంచుకునే సమయంలో, పెట్టుబడి తేదీని ఖచ్చితంగా అనుసరించే ఫండ్ మేనేజర్‌ని మీరు గుర్తుంచుకోవాలి. ఇన్వెస్ట్‌మెంట్ స్టైల్‌ను ఎప్పటికప్పుడు మార్చుకునే ఫండ్ మేనేజర్‌లకు మీరు దూరంగా ఉండాలి.

# దేశంలో మరో 55 జిల్లాలో హాల్‌మార్కింగ్ నిబంధన అమలు..




బంగారు ఆభరణాలు, బంగారు కళాఖండాలపై హాల్‌మార్కింగ్ తప్పనిసరిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. మూడవ దశ సెప్టెంబర్ 8 నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొంది.దేశంలో తాజాగా మరో 55 జిల్లాల్లో హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేశామని వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. దీంతో హాల్‌మార్కింగ్‌లో తప్పనిసరి చేసిన మొత్తం జిల్లాల సంఖ్య 343కి చేరుకుంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ జూన్ 23, 2021న మొదటి దశలో దేశవ్యాప్తంగా 256 జిల్లాల్లో తప్పనిసరి హాల్‌మార్కింగ్‌ని విజయవంతంగా అమలు చేసింది. ఆ తర్వాత రెండవ దశలో, ఏప్రిల్ 4, 2022న అదనంగా 32 జిల్లాల్లో ఈ నిబంధన అమలు చేసింది. ఇప్పటి వరకు 26 కోట్లకు పైగా బంగారు ఆభరణాలు %నఖ×ణ%తో హాల్‌మార్క్ చేశారు.ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోగలిగే బిఐఎస్ కేర్ యాప్‌లో 'వెరిఫై హెచ్‌యుఐడి'ని ఉపయోగించి కొనుగోలు చేసిన హెచ్‌యుఐడి నంబర్‌తో హాల్‌మార్క్ చేయబడిన బంగారు ఆభరణాల ప్రామాణికత, స్వచ్ఛతను ధృవీకరించుకోవచ్చని అని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. గత కొన్నేళ్లుగా ఈ యాప్ కు ప్రజాదరణ గణనీయంగా పెరిగింది. ఈ యాప్ ను 2021-22లో 230,000 మంది డౌన్ లోడ్ చేసుకున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.24 మిలియన్లకు పెరిగాయి.తెలుగు రాష్ట్రాల్లో పలు జిల్లాల్లో హాల్ మార్కింగ్ తప్పనిసరి నిబంధన ఉంది. మూడు దశల్లో కలిపి తెలంగాణలో 12 జిల్లాల్లో, ఏపీలో 17 జిల్లాల్లో హాల్ మార్కింగ్ నిబంధన అమలులో ఉంది. తెలంగాణలో హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, మంచిర్యాల, పెద్దపల్లి, ఖమ్మం, మేడ్చల్, నల్గొండ, నిజామాబాద్, మహబూబ్ నగర్ లో హాల్ మార్కింగ్ తప్పనిసరి నిబంధన అమలు అవుతోంది. ఏపీలో అన్నమయ్య, కోనసీమ, ఏలూరు, ఎన్టీఆర్, నద్యాల, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, కృష్ణ, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో హాల్ మార్కింగ్ తప్పనిసరి నింబధన అమల్లో ఉంది.



## ఈ సింపుల్ టెక్నిక్ పాటిస్తే..

## 45 సెకండ్లలో తల నొప్పి పరార్.!!!

ఈ మధ్య కాలంలో ఎక్కువగా టివీ,ఫోన్ వంటివి ఎక్కువగా చూడటం వలన తలనొప్పి చాలా త్వరగా వచ్చేస్తుంది. మనలో చాలా మంది తలనొప్పి వచ్చినప్పుడు టాబ్లెట్ వేసుకుంటూ ఉంటారు.అలా కాకుండా ఇప్పుడు చెప్పే టెక్నిక్ పాటిస్తే తలనొప్పి,ఒత్తిడి,టెన్షన్ వంటివి అన్నీ మాయం అవుతాయి.ఇవాళ, రేపు మార్కెట్ లో ఎన్నో మసాజ్ టెక్నిక్స్ అందుబాటులో ఉన్నాయి. మసాజ్ వల్ల శరీరానికి ఆరోగ్యమే కాదు, మానసికంగా గా కూడా స్వస్థత చేకూరుతుంది. కానీ, కాస్త ప్రాక్టికల్ గా మాట్లాడుకుంటే, మసాజ్ చెయ్యించుకోవడానికి ఖాళీ టైం ఉంటే కదా.
అయితే కూర్చున్న చోటే కూర్చుని, మసాజ్ ద్వారా వెంటనే రిలాక్స్ అవ్వడానికి ఒక టెక్నిక్ దొరికింది. మీ మనస్సులో ఏ మాత్రం టెన్షన్ అనిపించినా. రిలాక్స్ అవ్వలనిపించినా వెంటనే ఈ టెక్నిక్ ప్రయోగించచ్చు.ఏం లేదు. జస్ట్ మీ నుదుటి పై బొట్టు పెట్టుకునే భాగం. అసలు ఏం చెయ్యాలంటే?1. మీ కనురెప్పలు కరెక్ట్ గా మధ్యలో ఉన్న భాగాన్ని ఏదైనా ఒక వేలితో సున్నితంగా నొక్కి పట్టుకోవాలి.
2. అక్కడ నుంచి పైకి మూడు సెంటిమీటర్లదాక వేలితో స్పృసిస్తూ మెల్లగా మసాజ్ చెయ్యాలి
3. అలా 45 నుండి 6 సెకండ్ల వరకు చేసినా చాలు వెంటనే రిజల్ట్ కనపడటం మొదలవుతుంది. వెంటనే రిలాక్స్ అయ్యిన ఫీలింగ్ ఉంటుందిఇలా జరగడానికి ఎక్స్పర్టులు చెప్పిన వివరణ ఏంటంటే 'మెదడులోని నర్వస్ టెన్షన్ తగ్గించే భాగం ఇందువల్ల యాక్టివేట్ అవుతుంది. అంతే కాదు కంటి దగ్గర కనిపించే తీరు కూడా మారుతుంది.ఇంకేంటి లేటు. ఎప్పుడైనా తల నొప్పి వచ్చినా, అలసిపోయినా, బాగా టెన్షన్ గా ఉన్న సరే ఈ టెక్నిక్ వాడేసెయ్యండి మరి.

# కాఫీ/టీ తాగిన వెంటనే నీళ్లు తాగుతున్నారా?

కాఫీ, టీలు శరీరానికి శక్తినిచ్చి, మనస్సును రిలాక్స్‌గా ఉంచడంలో సహాయపడతాయి. ఇలాంటి కాఫీ, టీలు తాగుతూ చాలా మంది తప్పు చేస్తుంటారు. అంటే కాఫీ లేదా టీ తాగిన తర్వాత నీళ్లు తాగడం.

ఈ రకమైన అలవాటు మీ ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని మీకు తెలుసా? కాఫీ, టీలు తాగిన వెంటనే నీళ్లు తాగితే ఎలాంటి సమస్యలు ఎదురవుతాయో కింద చూద్దాం.

1. కడుపు సమస్యలు
టీ లేదా కాఫీ తాగిన తర్వాత చల్లని నీరు తాగడం వల్ల పొట్టలో రకరకాల సమస్యలు వస్తాయి. అలాగే కాఫీ, టీలు తాగిన వెంటనే నీళ్లు తాగితే కడుపునొప్పి, అసిడిటీ, మలబద్ధకం, జీర్ణ సమస్యలు వస్తాయి.

2. దంతాలకు హానికరంపళ్లపై మరకలు పడకుండా ఉండేందుకు కాఫీ, టీ తాగిన తర్వాత నీళ్లు తాగుతామని చాలా మంది కారణం చెబుతుంటారు. కానీ నిజానికి వేడివేడి కాఫీ, టీ, చల్లటి నీళ్లు తాగడం వల్ల పళ్లలో రకరకాల సమస్యలు వస్తాయి. ఎందుకంటే చల్లని పానీయం తర్వాత వేడి పానీయం తాగడం వల్ల నోటిలోని నరాలకు మరియు దంతాల పై పొరకు సమస్యలు వస్తాయి.

3. ముక్కు నుండి రక్తం

కొంతమందికి కాఫీ లేదా టీ తాగిన తర్వాత ముక్కు నుండి రక్తం కారుతుంది. ముక్కు నుండి రక్తం రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. ఇలా ముక్కు నుంచి రక్తం కారుతున్నట్లయితే వెంటనే కాఫీ, టీలు తాగి నీళ్లు తాగే అలవాటు మానేయండి.

4. జలుబు మరియు దగ్గుమంచి వేడి కాఫీ లేదా టీ తాగిన వెంటనే చల్లని నీరు తాగడం




వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. అదనంగా, ఈ అలవాటు గొంతులో అడ్డంకిని కలిగిస్తుంది మరియు బొంగురుపోయే సమస్యను కూడా కలిగిస్తుంది. కాబట్టి కాఫీ, టీ తాగిన తర్వాత నీళ్లు తాగకండి.(నిరాకరణ: పైన ఇవ్వబడిన సమాచారం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న ఊహలు మరియు సమాచారంపై ఆధారపడి ఉంటుంది మరియు విశ్వసనీయతకు హామీ లేదు. తెలుగు బోల్డ్ స్కై కథనానికి సంబంధించిన సమాచారాన్ని ధృవీకరించలేదు. మరియు మా ఏకైక ఉద్దేశం సమాచారాన్ని అందించడమే. దానిని ఇలా తీసుకోవాలి సమాచారం మాత్రమే. ఏదైనా సమాచారం లేదా ఊహను సాధన చేయడానికి లేదా అమలు చేయడానికి ముందు. , దయచేసి సంబంధిత నిపుణులను సంప్రదించండి.)

# డైజీన్ సిరప్ తాగుతున్నారా..?

## అయితే మీరు అనారోగ్యాలను కొనితెచ్చుకున్నట్లే..

గ్యాస్ట్రిక్, కడుపులో ఉబ్బరంవంటి సమస్యల నుంచి తక్షణ ఉపశమనం కోసం చాలామంది డైజీన్ సిరప్ తాగుతుంటారు. కొంతమంద్రైతే ఇంట్లోనే ఈ సిరప్ ను స్టాక్ పెట్టుకుంటారు.అంతే కాదు ఎవరైనా గ్యాస్ ప్రాబ్లెమ్ తో ఇబ్బంది పడుతుంటే డైజీన్ సిరప్ ను వాడమని చెపుతుంటారు. అయితే ఇప్పుడు ఈ సిరప్ వాడితే అనారోగ్యాలను కొనితెచ్చుకున్నట్లే అంటున్నారు డాక్టర్స్.డ్రగ్స్ కంట్రోల్ జనరల్ ఆఫ్ ఇండియా డైజీన్ సిరప్‌ను వాడద్దంటూ హెచ్చరిక జారీ చేసింది. డైజీన్ జెల్ సిరప్ వాడకాన్ని వెంటనే నిషేధించాలని, మార్కెట్ నుండి వెంటనే ఉపసంహరించుకోవాలని %ణజ+×% ఆదేశించింది. దీంతో మార్కెట్ నుండి కోట్ల బాటిళ్లను కంపెనీ రీకాల్ చేసింది. హెూల్‌సేల్ వ్యాపారులు, పంపిణీదారులు ఈ ఉత్పత్తులన్నింటినీ తమ దుకాణాల నుండి తొలగించాలని సూచించింది.డైజిన్ జెల్ టానిక్ పలు బ్యాచ్‌ల సరుకును ఆ మందు తయారీ సంస్థ అమెరికాకు చెందిన అబాట్ భారతదేశంలో స్వచ్ఛందంగా ఉపసహరించుకుంది. గులాబీ రంగులో ఉండాల్సిన సిరప్ తెల్లగా ఉందని, ఘాటైన వాసన వస్తుందని, తియ్యగా ఉండాల్సిన సిరప్ చేదుగా ఉందని వినియోగదారుల నుంచి ఇటీవల వచ్చిన ఫిర్యాదుల మేరకు




ఈ నిర్ణయం తీసుకుంది.రోగులు డైజిన్ జెల్ ఉత్పత్తులను వినియోగించ వద్దని భారత ఔషధ నియంత్రణ సంస్థ కూడా ఆగస్టు 31న బహిరంగ ప్రకటన చేసింది. కాగా, డైజిన్ జెల్ ఉపసంహరణ విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, డైజిన్ ట్యాబ్లెటుసురక్షితమేనని డాక్టర్స్ స్పష్టం చేస్తున్నారు.

# 4వ రోజు గడప గడపకు కాంగ్రెస్

● కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు మేలు జరుగుతుంది రైతురాజ్యం వస్తుంది

●ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయం

●మాజీ ఎమ్మెల్యే పాయంకి ఘనంగా స్వాగతం పలికిన మహిళలు

●ప్రజలలో పాయంకి పెరుగుతున్న ఆదరణ, పెద్దల దివెనలతో ముందుకు సాగుతున్న గడప గడపకు కాంగ్రెస్ పాదయాత్ర







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- పినపాక నియోజకవర్గం మణుగూరు పట్టణంలోని కాళీమాత ఏరియా, గాంధీనగర్, భగత్ సింగ్ నగర్, రామాలయం వీధిలో ఏర్పాటు చేసిన గడప గడపకు కాంగ్రెస్ 4 వ రోజు పాదయాత్రని కాళీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించిన పాయం వెంకటేశ్వర్లు. ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ఈ సందర్భంగా మహిళలు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు.ఇంటి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇంటికి అయిదు లక్షల రూపాయలు ఇస్తుంది, ఆరోగ్యశ్రీ ద్వారా అయిదు లక్షల ఉచిత వైద్యం, ఇంటిలో ఇద్దరు వృద్దులు ఉంటే అయిదు వేల పెన్షన్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఆడబిడ్డలకు అయిదు వందలకే వంట గ్యాస్, అభయ నేస్తం చేయూత ప్రతి నెల పించన్ నాలుగు వేల రూపాయలు ఇస్తుంది. భూమి లేని రైతు కూలీలకు రూ. 12 వేల ఆర్థిక సాయం, మహిళలకు పావలవడ్డీ రుణాలు, నిరుద్యోగుల భరోసా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగులకు ప్రతి సం" బాబ్ క్యాలెండర్ ఇలా అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ను వివరించారు.అనంతరం అయా ప్రజలు తమ సమస్యలు వివరించగా, తప్పక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాయ మాటలు చెబుతూ కాలం వెళ్ళాదిస్తోంది

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం రెండుసార్లు అధికారంలోకి వచ్చినా నిరుద్యోగ భృతి, అర్హులకు డబుల్ బెడ్ రూం తో పాటు, దళిత ముఖ్యమంత్రి, అర్హులకు దళిత బందు, బీసీ బందు వంటి పథకాలతో పాటు దాదాపు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అన్ని పథకాలు అర్హులైన వారికి అమలులో వైఫల్యం చెందిందని అన్నారు. అలవి కానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెడుతోందన్నారు. పోడు భూములు కూడా అందరికీ పూర్తిగా ఇవ్వకుండా అరకొర పంచి మాయ మాటలు చెబుతోందన్నారు.కేవలం మాటలకే కానీ చేతల్లో సున్న ప్రజలందరూ కూడా ఎప్పుడూ హస్తం గుర్తుకి ఓటు వేసి బి.అర్.యస్ ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని ప్రజలు ఎదురుచూస్తున్నరని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్యకి కాళీమాత ఏరియా, గాంధీనగర్,భగత్ సింగ్ నగర్, రామాలయం వీధి పట్టణ ప్రజలు చిరునవ్వుతో స్వాగతం పలికారు.పెద్దలు ఆశీర్వధించి గడప గడపకు పాదయాత్ర ప్రోగ్రాం చాలా మంచి నిర్ణయం ప్రజల వద్దకే పాలనల ఉందని హర్ష వ్యక్తం చేసి పాయంకి వాళ్ళ దీవెనలు ఇస్తు బ్రహ్మరథం పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీతో

అందరికీ న్యాయం జరుగుతుందని ప్రజలు ఆలోచిస్తు న్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మణుగూరు మండలం వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, ఉపసర్పంచులు పుచ్చకాయల శంకర్, గోరంట్ల కనకయ్య, వీరంకి వెంకట్రావు గౌడ్, ఎస్ కే బాజీ, తరుణ్ రెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్

### చౌరస్తాలోట్రాఫిక్ రద్దీతో ప్రమాదాలు జరుగుతున్నాయి



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 8

రాజేంద్రనగర్ అంబెద్కర్ చౌరస్తా లోని ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరసింహను కలిసి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ఇన్ స్పెక్టర్ నరసింహతో కలిసి చౌరస్తాలో కొద్దిసేపు ట్రాఫిక్ లో పరిశీలించి రద్దీ ఎక్కువగా ఉందని వేగంగా వాహనాలు రావడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతూ ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన వివరించారు. తాత్కాలికంగా ప్రమాదాల నివారణ కోసం దిమ్మెలను ఏర్పాటు చేసి వేగాలి నియంత్రించడానికి ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు నుండి అతి వేగంగా వస్తున్న వాహనాల ( 4 వీలర్స్ 2 వీలర్స్) వలన గాయాల పాలు అయిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. ఈ విషయం పై అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, పత్రికల్లో కథనాలు వచ్చాయని ఇన్స్పెక్టర్ నరసింహకు వై శ్రీధర్ వివరించారు. ఈ విషయంపై స్పందించిన ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ నర్సింహ , సిబ్బంది రాజేంద్రనగర్ అంబెద్కర్ చౌరస్తా దగ్గర ఉన్న ట్రాఫిక్ దిమ్మెలకు రెడియం అతికించి ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా బీసీ మోర్చా కార్యదర్శి న్ జగన్, డివిజన్ దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి ఇ. వేణుగోపాల్, తదితరులు ఉన్నారు.

# భద్రతా మండలిలో భారత్ చేరే సమయం ఆసన్నమైందా?

## ఐరాస చీఫ్ ఏమన్నారంటే..!



దిల్లీ: బహుపాక్షిక వ్యవస్థలో భారత్ అతి ముఖ్యమైన భాగస్వామి అని ఐరాసచీఫ్ ఆంటోనియా గుటెరస్ పేర్కొన్నారు. భారత్‌ను 'విశ్వ దేశం'గా పేర్కొన్న ఆయన..ఐరాస భద్రతా మండలిలో సభ్యత్వంపైనా స్పందించారు. ఈ విషయంలో నిర్ణయం తమ చేతుల్లో ఏమీలేదని.. సభ్యదేశాలే తుది నిర్ణయం తీసుకుంటాయన్నారు. జీ20 సదస్సులో పాల్గొనేందుకు భారత్ చేరుకున్న గుటెరస్.. భారత్ యూఎన్ఎస్సీలో చేరేందుకు సమయం ఆసన్నమైందా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఈ విధంగా స్పందించారు.ఐరాస భద్రతా మండలిలో ఎవరు ఉండాలన్నది నా నిర్ణయం కాదు. సభ్యదేశాలే దానిపై నిర్ణయం తీసుకుంటాయి. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఉన్న భారత్.. విశ్వదేశమని చెప్పడంలో అతిశయోక్తి లేదు. బహుపాక్షిక వ్యవస్థలో భారత్ అతిముఖ్యమైన భాగస్వామి.

నేటి ప్రపంచంలో బహుపాక్షిక వ్యవస్థను ప్రతిబింబించేలా సంస్కరణలు అవసరమని విశ్వసిస్తున్నా' అని ఐరాస చీఫ్ ఆంటోనియా గుటెరస్ పేర్కొన్నారు. అయితే, ఈ సంస్కరణలకు ఏమైనా కాలక్రమం ఉందా? అన్న ప్రశ్నకు బదులిస్తూ..

వాటిని చేయాల్సిన తక్షణ అవసరం ఉందన్నారు.'ఇండియా' దేశం పేరు 'భారత్'గా మార్చనున్నారనే అంశంపై దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఇదే విషయంపై ఐక్యరాజ్య సమితి మరోసారి స్పందించింది. పేరు మార్పునకు సంబంధించిన లాంఛనాలు పూర్తిచేస్తే ఐరాస రికార్డుల్లో వాటిని మార్చుతామని తెలిపింది. జీ20 సదస్సులో పాల్గొనేందుకు ఐరాస బృందం భారత్ చేరుకోగా.. ఓ జాతీయ వార్తా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సెక్రటరీ జనరల్ ముఖ్య అధికార ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ ఈ విషయాన్ని వెల్లడించారు.

'దేశం పేరు మార్పుపై ఇక్కడ జరుగుతోన్న చర్చపై ఐరాస వ్యాఖ్యానించదు. ఒకవేళ అందుకు సంబంధించిన లాంఛనాలు పూర్తైతే.. ఐరాస కూడా పేరు మార్చుతుంది. దీనిపై ఐరాస ఏదైనా చేయాల్సిన అవసరం వస్తే మాత్రం.. అది ఉన్నతాధికారులకు సంబంధించిన అంశం' అని ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరస్ ముఖ్య అధికార ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ పేర్కొన్నారు.

# ఈనెల 21న నిరుపేదలకు రెండో విడుత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ

## – ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 8 గ్రేటర్ పరిధిలో సొంతిల్లు లేని పేదల కోసం నిర్మించిన రెండో విడుత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేస్తున్నట్లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ తెలిపారు.డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీపై మంత్రి కేటీఆర్ అధ్యక్షతనశుక్రవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఈ నెల 21న రెండో విడుత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ఫై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మున్సిపల్ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా రెండో విడుత ఇండ్ల పంపిణీ మొదలవుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయాలు లేవని, ఎవరికి ఎలాంటి అనుమానాలు,అపోహలు అవసరం లేదన్నారు. ఎన్ఐసీ రూపకల్పన చేసిన ప్రత్యేక సాఫ్టువేర్‌తో రాండమైజేషన్ ప్రక్రియతో లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వివరించారు.మొదటి దపా రెండు పడకల గదుల ఇండ్లు పంపిణీ చేసిన విధంగానే,రెండవ విడత ఈ నెల15న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీడ్రా ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు.వాటిని 21వ తేదీ లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ వివరించారు.ఈ సమావేశంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మహబూద్ అలీ, మల్లారెడ్డి,ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, దానం నాగేందర్,సుధీర్ రెడ్డి,రాజాసింగ్,మాగంటి గోపినాథ్, కాలేరు వెంకటేష్,జిల్లా కలెక్టర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విశ్వ విద్యాలయంలో తేనెటీగలపై శిక్షణ కార్యక్రమం ముగింపు



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 8

అఖిల భారత సకాశేరుకల చీడల యాజమాన్యం, నేషనల్ బీ కీపింగ్,హనీ మిషన్ ఆధ్వర్యంలో రైతులు, యువతకు వారం రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ ప్రొఫెసర్,హెడ్–కీటక శాస్త్రం డా.యస్. జె.రహమాన్ హాజరై ప్రసంగించారు.వ్యవసాయంలో తేనే టిగాల పాత్ర వాటి సంరక్షణపై వివరించారు.శిక్షణ పూర్తి చేసుకున్న రైతులకు తేనే టీగల పెంపకన్ని వ్యాపార దృక్పథంతో చేస్కోవడం వల్ల మంచి లాబాలు పొందవచ్చు అన్నారు.వ్యవసాయంతో పాటు తేనే టీగాల పెంపకం చేపట్టి అధిక దిగుబడులు పొదలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన శాస్త్రవేత, హెడ్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ...తేనే టీగలు పంటలలో పర పరగా సంపర్కం చేయడంలో ఉపయోగ పడతాయఅన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న రైతులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రొఫెసర్ %డ% హెడ్– బ్రీడింగ్ డా.సి.వి.సమీర్ కుమార్,శాస్త్రవేత డా. వి.సునీత తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి విచ్చేసిన 25 మంది రైతులు,యువతకు పాల్గొన్నారు.

# ఘనంగా చివరి శ్రావణ శుక్రవారం పూజలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 8

చివరి శ్రావణ శుక్రవారం పుష్కరించుకుని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి లోని దుర్గామాత ,శ్రీసంతోషిమాత దేవాలయాల్లో శ్రావణ శుక్రవారం ప్రత్యేకపూజలు ఘనంగా నిర్వహించారు. దుర్గానగర్ దుర్గామాత ఆలయం,టీఎన్జీవోస్ కాలనీలోని దుర్గామాత అమ్మవారి ఆలయం, భవాని కాలనీ రామలింగేశ్వర దేవాలయం, మహంకాళి ఆలయం తదితర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాలను అరటి ఆకులు,మామిడి తోరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు వేకువజామునే పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన మహిళలు ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు.మహిళలు పెద్ద ఎత్తున తమ ఇళ్లలో ప్రత్యేక పూజలు చేసుకుని అమ్మవారిని కొలిచారు.భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ఎంతో ప్రతిష్టాత్మకంగా సాము హిక కుంకుమార్చనలు చేశారు.చివరి శ్రావణ మాసం 5 శుక్రవారాలు ఐదు పర్వదినములతో పడినందున చివరి వారం చాలా విశేషమైన రోజులనీ పెద్ద ఎత్తున మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు.భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.






# టైగర్ నాగేశ్వరరావు మూవీని ఆపేయాలి.

రవితేజ నటిస్తున్న మొదటి పాన్ ఇండియా చిత్రం 'టైగర్ నాగేశ్వరరావు' అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్ పై తెరకెక్కుతున్న ఈ మూవీ..19వ శతాబ్దంలోని ఆంధ్రప్రదేశ్ స్టూవర్టుపురం ప్రాంతంలో పేరు మోసిన గజదొంగ టైగర్ నాగేశ్వరరావు లైఫ్ స్టోరీ నేపథ్యంతో రాబోతుంది. కొత్త డైరెక్టర్ వంశీ తెరకెక్కిస్తున్న ఈ మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇటీవలే ఈ చిత్ర యూనిట్ ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టారు. ఈక్రమంలోనే మూవీ నుంచి టీజర్ అండ్ సాంగ్ ని రిలీజ్ చేశారు. అయితే టీజర్ రిలీజ్ అయిన దగ్గర నుంచి ఈ సినిమాకి ఇబ్బందులు ఎదురయ్యాయి. స్టువర్టుపురం గ్రామ ప్రజల గౌరవాన్ని, ఎరుకల సామాజికవర్గ మనోభావాలను దెబ్బతీసేలా చిత్రం తెరకెక్కుతోందని ఏపీ హైకోర్ట్ లో పిటిషన్ దాఖలు అవ్వడం, న్యాయమూర్తి సినిమా ప్రొడ్యూసర్ కి నోటీసులు పంపించడం కూడా జరిగింది. స్టువర్టుపురం గ్రామ ప్రజలు విజయవాడలో నిరాహార దీక్షని మొదలుపెట్టారు. సినిమా తీసేముందు ఎరుకల జాతి వారిని, గ్రామా ప్రజలని చిత్ర యూనిట్ సంప్రదించలేదని, చిత్రం వల్ల తమకి ఇబ్బంది కలుగుతుందని పేర్కొన్నారు.

# జవాన్ సినిమా కలెక్షన్ల వేట



షారుఖ్ ఖాన్ , తమిళ దర్శకుడు అట్లీ కాంబినేషన్ లో వచ్చిన 'జవాన్' శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా విడుదలైంది. ఒక్క హిందీలోనే కాకుండా దక్షిణాది భాషలన్నింటిలోనూ భారీగా విడుదల చేశారు ఈ సినిమాని. ఇందులో నయనతార, విజయ్ సేతుపతి , దీపికా పడుకోన్, ప్రియమణి ఇలా చాలామంది నటీనటులు వున్నారు. ఈ సినిమాకి చాలా హైప్ కూడా వచ్చింది. అలాగే ఈ సినిమా ఒక పైసా వసూల్ సినిమా ని, మాస్ ఎంటర్ టైనర్ అని ఈ సినిమా మొదటి రోజు కలెక్షన్స్ కూడా రికార్డు స్థాయిలో వుంటాయని ట్రేడ్ అనలిస్ట్స్ ఊహించారు. అందరి ఊహలకు అనుకున్నట్టుగానే ఈ సినిమా మొదటి రోజు రికార్డు కలెక్షన్స్ సృష్టించి ఒక కొత్త రికార్డు నెలకొల్పింది. ఇంతకు ముందు విడుదలైన సన్నీ డియోల్ నటించిన 'గదర్ 2' , షారుఖ్ ఖాన్ సినిమా 'పఠాన్' కలెక్షన్స్ ని మించి 'జవాన్' మొదటి రోజు కలెక్షన్స్ వున్నాయి. ఇప్పటివరకు ఏ సినిమా కూడా మొదటి రోజు ఇంత కలెక్షన్స్ సాధించలేదు అనేంతగా ఈ 'జవాన్' సినిమా సాధించని అని చెపుతున్నారు. మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం 'జవాన్' సినిమా మొదటి రోజు సుమారు రూ.75 కోట్ల రూపాయల నెట్ కలెక్టు చేసిందని, ఇందులో తమిళ, తెలుగు భాషల నుంచి చెరో రూ.5 కోట్ల వరకు కలెక్టు చేసిందని ట్రేడ్ అనలిస్ట్స్ చెపుతున్నారు. అంటే ఇంతవరకు ఏ సినిమా ఇలా మొదటి రోజు ఇంత పెద్ద మొత్తంలో కలెక్టు చెయ్యలేదని కూడా అంటున్నారు. షారుఖ్ ఖాన్ 'పఠాన్' మొదటి రోజు రూ.57 కోట్లు కలెక్టు చేసిందని, 'వార్' సినిమా రూ.53 కోట్లు కలెక్టు చేస్తే, 'కెజిఫ్' రూ.54 కోట్లు కలెక్టు చేసిందని ఈమధ్యనే విడుదలైన 'గదర్ 2' రూ.40 కోట్లు కలెక్టు చేసినట్టుగా చెపుతున్నారు.

'జవాన్' రెండో రోజు కూడా కలెక్షన్స్ బాగుంటాయని ఆశిస్తున్నారు. ఎందుకంటే ఇప్పటికి చూస్తున్న అడ్వాన్స్ బుకింగ్స్ బట్టి ఈ సినిమా రెండో రోజు కూడా రికార్డు కలెక్షన్స్ వుంటాయని అనుకుంటున్నారు. ఈ విధంగా చూసుకుంటే రేపు శని, ఆదివారాలు కూడా ఈ సినిమా కలెక్షన్స్ విపరీతంగా వుండే అవకాశం వుంది అని చెపుతున్నారు. 'జవాన్' సినిమా షారుఖ్ ఖాన్ కి కెరీర్ బెస్ట్ అవుతుందని కూడా అంటున్నారు. ఇక నయనతార మొదటిసారిగా ఇంత పెద్ద విజయంతో హిందీలో ఆరంగేట్రం చేసింది.



# సెలబ్రిటీలను ఇంప్రెస్ చేస్తున్న మిస్టర్ అండ్ మిసెస్ పోలిశెట్టి

టాలీవుడ్‌తోపాటు డిఫరెంట్ ఇండస్ట్రీస్ నుంచి మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి మిస్టర్ శెట్టి.మిసెస్ శెట్టి . జాతిరత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి , అనుష్కా శెట్టి హీరోహీరోయిన్లుగా 7న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. నవీన్ పొలిశెట్టి అండ్ స్వీటీ స్టైల్‌లో సాగే ఫన్ ఎంటర్‌టైనర్‌గా సినీ జనాలతోపాటు సెలబ్రిటీలను ఇంప్రెస్ చేస్తోంది. ఈ మూవీ స్పెషల్ సెలబ్రిటీ ప్రీమియర్ వేయగా.. ఇండస్ట్రీ నుంచి దేవీ శ్రీ ప్రసాద్‌తోపాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి అద్భుతంగా సాగే ఫన్ రైడ్ అని, బిగ్గెస్ట్ ఎంటర్‌టైనర్‌గా ఆఫ్ ది ఇయర్ అని అంటున్నారు డీఎస్పీ. మహేశ్ బాబు పీ డైరెక్ట్ చేసిన ఈ మూవీ ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవిని సైతం ఇంప్రెస్ చేసిందని తెలిసిందే. విడుదలైన వెంటనే తొలి ప్రేక్షకుడిగా రివ్యూ కూడా ఇచ్చాడు చిరు. ఇక ఇప్పుడు రాక్‌స్టార్ రివ్యూతో సినిమాపై బజ్ మరింత పెరిగిపోతుంది.
జాతి రత్నాలు' కి రెట్టింపు ఎనర్జీని, వినోదాన్ని అందచేసిన నవీన్ పోలిశెట్టి, కొంచెం గ్యాప్ తర్వాత కనిపిస్తున్నా మరింత అందంగా, బ్యూటిఫుల్ గా వున్న మనందరి 'దేవసేన', అనుష్కశెట్టి ఈ చిత్రానికి ప్రాణం పోశారని చిరంజీవి చెప్పుకొచ్చాడు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. డిఫరెంట్ బ్యాక్‌గ్రౌండ్ నుంచి వచ్చి సోలో లైఫ్ లీడ్ చేసే మిస్టర్ పొలిశెట్టి, మిస్ పొలిశెట్టి మధ్య సాగిన ఫన్నీ ట్రాక్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నట్టు ఇప్పటివరకు వచ్చిన టాక్,

# సలార్ విడుదల మరింత ఆలస్యం

దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో వస్తున్న ప్రభాస్ మూవీ సలార్' సినిమా ఈనెలలో విడుదల కావాల్సి వుంది, కానీ ఇప్పుడు నిరవధికంగా వాయిదా వేసిన సంగతి తెలిసిందే. కొత్త విడుదల తేదీ ఎపుడు అన్నది ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి వుంది. అయితే ఈ సినిమా ఎందుకు వాయిదా వేశారు అనే దాని మీద ఒక క్లారిటీ వచ్చింది. ఇంతకీ ఆ కారణం ఏంటో తెలుసా, ఈ సినిమాకి గ్రాఫిక్స్ వర్క్ అవకపోవటమే విడుదలకి జాప్యం అని తాజా సమాచారం ప్రకారం తెలిసింది. ఈ సినిమాలో గ్రాఫిక్ వర్క్ చాలా ఉందని, అది చేసి ఇవ్వటంలో జాప్యం జరిగిందని తెలుస్తోంది. ూమూలుగా సినిమా గ్రాఫిక్ వర్క్ విడుదల తేదీకి ముందుగా అంటే ఒక నెల రోజులు ముందుగా ఆ పనులు పూర్తయిపోవాలి. ఎందుకంటే అందులో మళ్ళీ కరెక్షన్స్ ఏమైనా ఉంటే చెపుతారు, దాన్ని కూడా విడుదలకి ముందుగానే చేసే విధంగా ఉండాలి కాబట్టి, ఈ గ్రాఫిక్ వర్క్ అంతా కూడా నెలరోజుల ముందుగానే చేసేస్తారు. అయితే ఇప్పుడు ఈ 'సాలార్' మూవీకి వచ్చేసరికి ఈ గ్రాఫిక్ వర్క్ పని ఇంకా పూర్తి కాలేదు. గ్రాఫిక్ టీము నిరంతరం పని చేస్తున్నా కూడా ఆ వర్క్ ఈ నెల 15వ తేదీకి అవుతుందని, అయితే అప్పుడు మళ్ళీ అందులో కరెక్షన్స్ చెపితే అది విడుదలకి ముందు అవదు అని, అందుకనే తొందర పడటం ఎందుకని చిత్ర యూనిట్ ఈ సినిమాని వాయిదా వేశారని తెలుస్తోంది. ఇందులో శృతి హాసన్ కథానాయిక కాగా, శ్రియ రెడ్డి , మలయాళం నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ , జగపతి బాబు కూడా వున్నారు. ఒకసారి వాయిదా పడ్డాక ఇప్పుడు మళ్ళీ కొత్త విడుదల తేదీ ప్రకటించాలంటే అది హిందీ మార్కెట్ ని బట్టి ఉంటుంది అని కూడా తెలిసింది. ఎందుకంటే ఈ సినిమాకి హిందీ మార్కెట్ కూడా చాలా ప్లస్ కాబట్టి, హిందీ డిస్ట్రిబ్యూటర్స్ తో చర్చించి కొత్త విడుదల
తేదీని ప్రకటించే అవకాశం వుంది అని తెల్సింది.




# యూట్యూబ్‌లో రికార్డు సృష్టించిన శ్రీమంతుడు




టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు ప్రధాన పాత్రలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం శ్రీమంతుడు కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కింది. ఈ మూవీ 2015 ఆగష్టు 7న విడుదలై సంచలన విజయం నమోదు చేసుకోవడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద ఏకంగా 140 కోట్లు కలెక్ట్ చేసింది. ఇక ఈ సినిమాతోనే గ్రామాలను దత్తత తీసుకోవడం పాపులర్ అయ్యింది. ఇదిలా ఉండగా.. ఈ చిత్రం అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. ఈ మూవీ యూట్యూబ్‌లో రికార్డు సృష్టించింది. తాజాగా ఈ మూవీ యూట్యూబ్‌లో 200 మిలియన్స్ (20కోట్ల) వ్యూస్ దాటినట్లు మేకర్స్ సోషల్ మీడియాలో వెల్లడించారు. అయితే ఇందులో విశేషం ఏంటంటే యూట్యూబ్‌లో 200 మిలియన్ల వ్యూస్ దక్కించుకున్న తొలి తెలుగు చిత్రంగా శ్రీమంతుడు రికార్డు కొట్టింది.



# ఓటీటీలో మరో తెలుగు హార్రర్ వెబ్ సిరీస్..

### వేణు 'అతిథి' స్ట్రీమింగ్ ఎప్పుడు, ఎక్కడంటే?

ఓటీటీలో హార్రర్, క్రైమ్, థ్రిల్లర్ జోనర్ లు, వెబ్ సిరీస్‌లకు మంచి ఆదరణ ఉంటుంది. అందుకు తగ్గట్లే ఓటీటీ సంస్థలు సరికొత్త కంటెంట్‌తో లు, సిరీస్‌లను అందుబాటులోకి తెస్తున్నాయి.వీటికున్న క్రేజ్ దృష్ట్యా స్టార్ హీరోలు, హీరోయిన్లు సైతం డిజిటల్ స్ట్రీమింగ్ మూవీస్, వెబ్ సిరీస్‌లలో నటించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అలా తాజాగా మరొక సీనియర్ హీరో ఓటీటీలోకి అడుగుపెట్టాడు. అతను మరెవరో కాదు గతంలో స్వయం వరం, చిరునవ్వుతో, హనుమాన్ జంక్షన్ వంటి సూపర్ హిట్ ల్లో నటించిన వేణు తొట్టెంపూడి. రవితేజ నటించిన రామారావు ఆన్ డ్యూటీతో సెకెండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన వేణుకు ఆ నిరాశనే మిగిల్చింది. ఇప్పుడు ఓటీటీల్లో తన అదృష్టం పరీక్షించుకునేందుకు రెడీ అయ్యాడు. ఇందులో భాగంగా అతిథి అనే పేరుతో ఓ హార్రర్ వెబ్ సిరీస్‌తో మన ముందుకు వస్తున్నాడు. వేణుతో పాటు అవంతిక, రవివర్మ, భద్రం, అదితి గౌతమ్, వెంకటేష్ కాకుమాను, చాణక్య తేజ, గాయత్రి చాగంటి, పూజ తదితరులు ఈ సిరీస్‌లో కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే అన్నిహంగులు పూర్తి చేసుకున్న అతిథి ఓటీటీ ఆడియెన్స్‌ను పలకరించేందుకు సిద్ధమయ్యాడు. సెప్టెంబర్ 19 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది.తాజాగా అతిథి వెబ్ సిరీస్ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. ఇందులో వేణు రైటర్ రవిగా కనిపించనున్నాడు. అతనికి దయ్యాలంటే పెద్దగా నమ్మకం, భయము ఉండవు.

# గీతా ఆర్ట్స్ నుంచి కోటబొమ్మాళి పిఎస్

'భలే భలే మగాడివోయ్', 'గీత గోవిందం' 'టాక్సీవాలా', 'ప్రతి రోజు పండగే', 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' లాంటి అనేక విజయవంతమైన సినిమాలను నిర్మించిన గీతా ఆర్ట్స్ సంస్థ మంచి పేరు తెచ్చుకుంది. ఇప్పుడు తాజాగా మలయాళంలో సూపర్ హిట్ అయినా 'నాయాట్టు' అనే సినిమాని తెలుగులో 'కోట బొమ్మాళి పిఎస్' పేరుతో రీమేక్ తీసి విడుదల చేస్తున్నారు. ఈ సినిమాకి నిర్మాతలుగా బన్నీ వాస్, విద్యా కొప్పినీడి వ్యవహరిస్తున్నారు.ఈ తెలుగు రీమేక్ లో సీనియర్ నటుడు శ్రీకాంత్ మేక ప్రధాన పాత్రలో కనిపిస్తుండగా, వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రత్యేక పాత్రలో నటిస్తోంది. అలాగే రాహుల్ విజయ్ , శివాని రాజశేఖర్ లు కూడా రెండు కీలక పాత్రల్లో కనపడనున్నారని తెలిసింది. ఈ సినిమా మోషన్ పోస్టర్ ఆమధ్య విడుదల చేశారు, అది కొంచెం ఆసక్తిని పెంచింది. అయితే ఈ ప్రచారాలని కొంచెం ఎక్కువ చెయ్యాలని తలచి, ఈ సినిమా నుండి ఒక పాటను విడుదల చెయ్యాలని నిర్మాతలు భావించారు. అందుకోసమని ఒక ప్రత్యేక పాటని ఈ సినిమా నుండి ఈ నెల అంటే సెప్టెంబర్ 11న విడుదల చేయను న్నారని ప్రకటించారు. అయితే ఈ పాట శ్రీకాకుళం యాసలో వుండే ఒక ఆసక్తికర పాట అని, పూర్తిస్థాయి ఫోక్ సాంగ్ తో వస్తున్న ఈ పాట ప్రేక్షకుల్ని అలరిస్తుందని చెపుతున్నారు దర్శకర్మాతలు. 'జోహార్', 'అర్జున ఫాల్గుణ' వంటి చిత్రాలతో దర్శకుడిగా గుర్తింపునందుకున్న తేజ మార్నిఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు.



## రేగులేషన్స్ లో మార్పులు చేర్పులు

– జాగ్రత్తలతో ఎలక్ట్రికల్ రేగులేషన్స్ లో కొత్తగా వచ్చినటువంటి మార్పులు చేర్పులు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :– మణుగూరు ఏరియా లో పర్యటించిన డిఎంఎస్ (ఎలెక్ట్రికల్) మరియు డివై.డిఎంఎస్(ఎలెక్ట్రికల్) కేంద్ర ప్రభుత్వ కార్మిక ఉపాధి శాఖకు చెందిన సౌత్ సెంట్రల్ జోన్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ( ఎలెక్ట్రికల్) ఎస్ ఆనంద్ వేల్ డివై.డిఎంఎస్(ఎలెక్ట్రికల్) గౌరవ లడ్డా బుధవారం నుండి శుక్రవారం వరకు మూడు రోజులు మణుగూరు ఏరియాలో పర్యటించి ఉపరితగనులను, కేసిహెచ్‌పి సబ్ స్టేషన్లను ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ స%శ%బందిత అధికారులతో పరిశీలించడం జరింగింది.ఈ సందర్భంగా డిఎంఎస్ (ఎలెక్ట్రికల్) ఎస్ ఆనంద్ వేల్ ఉన్నత అధికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. తగు జాగ్రత్తలతో ఎలక్ట్రికల్ రేగులేషన్స్ లో కొత్తగా వచ్చినటువంటి మార్పులు చేర్పులు గురించి వివరంగా వివరించి చర్చించడం జరిగింది. రెగ్యులెషన్ లో పొందుపర్చిన ప్రకారము నిబంధనలు పాటించినచో విద్యుత్ ద్వారా జరిగే ఎలాంటి ప్రమాదాలను కూడా జరుగకుండా నివారించడానికి సాధ్యమవుతుంది అని తెలిపినారు. విద్యుత్ వల్ల కలిగే ముప్పు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కార్మికులు చేసే ప్రతి చిన్న పనిలోనూ సేఫ్టీ బెల్ట్, ఇతర రక్షణ పరికరాలు తప్పనిసరిగా ధరించేలా సంబందిత అధికారుల ఆజమాయిషీ నిరంతరం కొనసాగాలి.అలాగే కాలనీలలో ఉండే సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫారంలు లలో సంబంధిత ఉద్యోగులు తప్ప ఇతరులు కానీ, పశువులు కానీ ప్రవేశంచకుండా ప్రతిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలి. మణుగూరు ఏరియా గనులు, కేసిహెచ్‌పి పరిశీలన చేసి కొత్త రేగులేషన్ ప్రకారము చేయవలసిన మార్పుల గురించి సవివరంగా వివరించి తగిన సూచనలు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమములో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, ఎస్ఓ టూ జీఎం వీసం కృష్ణయ్య, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకట రమణ,ఏరియా ఇంజినీర్ శ్రీ ఎం నర్సీ రెడ్డి, ప్రాజెక్టు ఆఫీసర్ మణుగూరు ఓసి శ్రీ శ్రీనివాస చారి, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరభద్రుడు, డిజిఎం(కేసిహెచ్‌పి) మధన్ నాయక్, ప్రాజెక్ట్ మేనేజర్ రాంబాబు మణుగూరు ఓసి డిజిఎం రవీందర్ ఎంవిటిసి మేనేజర్ జి నాగేశ్వర రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (ఎలెక్ట్రికల్) ఎస్ ఆనంద్ వేల్ డివై.డిఎంఎస్(ఎలెక్ట్రికల్) గౌరవ లడ్డా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, ఇతర ఉన్నత అధికారులచే ఆత్మీయ సత్కారం ఘనంగా నిర్వహించడం జరిగింది.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నరోత్తమ్.. ఉత్తర్వులు జారీ



హైదరాబాద్, సెప్టెంబర్ 8: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కులాల సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా ఏర్పుల నరోత్తమ్‌ను ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులను జారీచేసింది. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా బండా శ్రీనివాస్ పదవీ కాలం ఆగస్టు 23న ముగిసింది. ఆయన స్థానంలో నరోత్తమ్ నియమితులయ్యారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పస్తాపూర్‌కు చెందిన నరోత్తమ్ ఉస్మానియాలో ఇంజినీరింగ్ పూర్తిచేశారు. ఇరిగేషన్ శాఖలో ఏఈగా, డీఈగా సేవలు అందించారు. ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చిన నరోత్తమ్.. 2009లో జహీరాబాద్ నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయారు. స్నేహ ఫౌండేషన్ స్థాపించి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను చేశారు. ఆయన సేవలను గుర్తించిన సీఎం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారు.

# స్థానిక పాఠశాలలో ఆధార్ నమోదు కేంద్రం

గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...

సర్పంచ్ కురువ నాగర్జున



తాండూర్ సెప్టెంబర్ 8 జనవాహిణి :– తాండూర్ మండలం కోటబాస్పల్లి గ్రామంలో తాత్కాలిక ఆధార్ నమోదు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ కురువ నాగార్జున, ఎల్మకన్య పిఎసిఎస్ డైరెక్టర్ ఎన్.సురేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు .ఎస్ .వీరేందర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదివరకు ఆధార్ కార్డు పొందని వారు ఆధార్ నమోదు కేంద్రం వద్దకు తగిన ఆధారాలతో వచ్చి నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా అందించే అన్ని సంక్షేమ పథకాలతో పాటు విద్యా,ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సైతం ఆధార్ కార్డు ఎంతో అవసరమని గుర్తు చేశారు. ఆధార్ కార్డులలో తప్పుఒప్పులు ఏమైనా ఉంటే సర్దుబాటు చేసుకునేందుకు సరైన ఆధారాలతో వెళ్లారని గుర్తు చేశారు. ముఖ్యంగా ఆధార్ నమోదు కేంద్రం నిర్వాహకులకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. పుట్టిన తేదీలు,అడ్రస్ ల మార్పుకు అవకాశం ఉంది అన్నారు. ఈ యొక్క శిబిరం గ్రామంలో పది రోజుల పాటు మాత్రమే కొనసాగుతుందని తెలియజేసారు.ఇట్టి విషయంపై నిర్లక్ష్యం చేయవద్దని తెలియని వారికి సైతం తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లాలప్ప యాదవ్ , విద్యా కమిటీ చైర్మన్ వి.సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గని కార్మిక సంఘం పిఐసి సభ్యుడు గుర్రంపల్లి మొగులప్ప, వార్డు సభ్యులు విగ్నేష్, బాలమణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముర్రుపాలె బిడ్డకు మహా ఆరోగ్యం

– పుట్టిన వెంటనే బిడ్డలకు ముర్రుపాలను పట్టించాలి

–తల్లి బిడ్డల క్షేమం కోసమే పౌష్టికపోషకాహారం ఉత్సవాలు

–అన్నప్రాసన, శ్రీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న ముత్యాలమ్మ నగర్ సర్పంచ్ కొమరం జంపేశ్వరి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :– పోషణ మాస వారోత్సవాల్లో భాగంగా మణుగూరు మండలం ముత్యా మ్మ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్ వాడీ కేంద్రంలో పోషణ మాస వారోత్సవాల్లో భాగంగా జరిగిన కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా మణుగూరు సిడిపిఓ అధికారి జయలక్ష్మి, సమితిసింగారం గ్రామపంచాయతీ సెక్టార్ సూపర్వైజర్ సరోజినీ మాట్లాడుతూ సెంటర్లలో పౌష్టిక ఆహార విషయాలను తెలియజేస్తూ, తల్లి బిడ్డల ఆరోగ్య విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అన్నారు, తల్లి బిడ్డల క్షేమమే శ్రీరామరక్ష అన్నట్టుగా పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండాలి, అంటే తల్లులు పౌష్టికరమైన ఆహారం ప్రతిరోజు తీసుకోవాలని అన్నారు. పుట్టిన బిడ్డలకు ఆరు నెలల వరకు ముర్రుపాలను తల్లులు పట్టించాలని అన్నారు,తక్కువ ఖర్చుతో ఎక్కువగా పోష్టికాహారం కలిగిన ఆహారాన్ని తల్లులు తీసుకోవాలని అన్నారు, అంగన్ వాడీ సెంటర్లలో ప్రతిరోజు పెట్టి ఆకుకూరలు, పండ్లు, పాలు తల్లులు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ అధికారి నాగేశ్వరరావు, అంగన్ వాడి టీచర్లు చంద్రకళ, విజయకుమారి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## బాలికలకు మహిళలకు షీ టీం పై అవగాహన కల్పించాలి

– వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి



వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 8 జనవాహణి ప్రతినిధి :– మహిళలు, బాలికలకు షీ టీం పైన అవగాహనా కల్పించాలి అని జిల్లా ఎస్పీ ఎన్. కోటి రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారుజిల్లా లోని విద్యార్థులకు, మహిళలకు షీ టీం పైన అవగాహనా కల్పించాలని, జిల్లాలో లోని బస్ స్టాండ్స్, రైల్వే స్టేషన్స్, మార్కెట్స్, స్కూల్స్, కాలేజ్ లు మొదలగు చోట ఎవరైనా ఆకాతాయిలు మహిళలు, అమ్మాయిలను, విద్యార్థినిలను ఇబ్బందులు పెడితే వెంటనే షీ టీం అధికారులకు తెలియజేయాలని, మూఖ్యంగా స్కూల్స్, కళాశాల ప్రిన్సిపాల్స్ తమ దగ్గర చదువుతున్న విద్యార్థులకు షీ టీం గురించి వివరించాలని, వచ్చి పోయే సమయం లో ఎవరైనా ఇబ్బంది పెడితే ఎవ్వరికి భయపడకుండా షీ టీం అధికారులకు పోలీస్ అధికారులకుగాని డైల్ 100 కి కాల్ చేయాలనీ, ఎల్లప్పుడు పోలీస్ డిపార్ట్మెంట్ మహిళలు, విద్యార్థినులకు అండగా ఉంటుంది అని వారికీ తెలియజేయాలని, జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ ల వారీగా షీ టీం లు ఏర్పాటు చేయండం జరిగింది,ఎవరైనా మహిళలు, విద్యార్థినులు, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా గాని, వారిని ఇబ్బంది పెట్టె విధంగా గాని ప్రవర్తించితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని, 8712670063 నెంబర్ ద్వారా నేరుగా జిల్లా షీ అధికారిని ని సంప్రదించవచ్చు అని జిల్లా ఎస్పీ ఎన్. కోటి రెడ్డి, తెలిపినారు.

## రాంనగర్ గ్రామంలో కుక్కల స్వైర విరారం



పెద్దపల్లి రామగిరి జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ అల్లేపూ రమేష్ :– రత్నపుర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ గ్రామంలో ఉరా కుక్కలు స్వైర విరహర్మ్ చేస్తూ ప్రజలను బయభ్రతులకు గురిచేస్తున్నాయి.కుక్కలు పగలు కోళ్లను పశువులను పట్టుకొని చెపుతున్నాయి..రాత్రి వేళల్లో అరుపులకు ప్రజలు నిద్ర లేచి భయంతో బయటనే కూర్చుంటున్నారు.గ్రామ సర్పంచ్ స్పందిచి కుక్కల బరి నుంచి కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ పెద్దపల్లి జిల్లా రామగిరి ఎంపీపీ ఆర్య దేవక్క కొమురయ్య గౌడ్



పెద్దపల్లి రామగిరి జనవాహిణి రిపోర్టర్ :– టాపర్ రాష్ట్ర చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ 560 జీవపరంగా ఎవరైతే సొసైటీలకు 5 ఎకరాల టీవి భూమి ఉందో ఆ భూములకు చుట్టుపంచింగ్ గిరిక తాళ్లు ఈత చెట్లు ఒక బోరు మోటరు వ్యభించేందుకు కేసీఆర్ తోని చర్చలు జరిపినమని త్వరలోనే కేసీఆర్ త్వరలోనే గీత కార్మికులకు టూవీలర్ల బండ్లతో రాష్ట్రానికి తీపి కవరు అందియనున్న ముఖ్యమంత్రి అని తాడి టాపర్ చైర్మన్ రవి కుమార్ గౌడ్ ఒక ప్రకటనలు తెలిపారు.రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ ను సన్మానించిన రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవి కొమురయ్య గౌడ్

రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పల్లె రావికుమార్ గౌడ్ ఘనంగా సన్మానించారు ఈ యొక్క కార్యక్రమంలో రామగిరి ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్,పెద్దపల్లి ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్,తాళ్ళపల్లి విష్ణు గౌడ్, దాసరి చంద్రమోళి గౌడ్,తోడేటి శివకుమార్ గౌడ్, బిల్లా కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నావు శశి ప్రభ

హద్దులు దాటి ప్రవర్తించొద్దు

ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కూడా అన్యాయం చేస్తున్నాడు



తాండూరు సెప్టెంబర్ 9 జనవరి ప్రతినిధి :– కోర్టును తప్పు ద్రవ పట్టిస్తూ కావాలనే ల్యాండ్ లో వచ్చి న్యూసెన్స్ చేస్తుంది శశి ప్రభ అంటూ తాంద్రూరు పట్టణానికి చెందిన నయీం అన్నారు. తాండూర్ పట్టణంలో గల సర్వేనెంబర్ 52,53,54,55 మరియు 56ల యొక్క ఓఎస్ 37 2015 ఆర్డర్ కాపీ నేడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, నయీమ్ ఖాన్ తెలియజేశారు.ఈ స్థలం విషయమై విద్యా వికాస్ తరఫున కోర్టు ఆదేశాలు జారీ చేసిందని విద్యా వికాస్ ట్రస్ట్ చైర్మన్ తెలపడం విడ్డూరం అని అన్నారు.33 ఎకరాల స్థలం కోర్టు ఆధీనంలో ఉందని నేను ఏజిపి హోల్డర్ స్థానంలో ఈ స్థలంపై కార్యాలయం ఏర్పాటు చేసుకొని ఇక్కడే ఉండి మీడియా సమావేశంలో మాట్లాడుతున్నానని ఇంతకంటే ఎక్కువ ఏం ఆధారాలు చూపించాలని ప్రశ్నించారు.చిల్లర వేషాలు వేయరాదని చిల్లర రాజకీయాలు చేయరాదని ఏదైనా ఉంటే కోర్టులో చూసుకోవాలని విద్యా వికాస్ ట్రస్ట్ చైర్మన్ శశి ప్రభను హెచ్చరించారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఈ విషయంలో ముందు సానుకూలంగా స్పందించి ప్రస్తుతం ఆటలు ఆడుతున్నారని,ఇది ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి సరిపడదని అన్నారు.ఏది ఏమైనా ఉంటే కోర్టు ద్వారా తేల్చుకునే దమ్ము ఉంటేనే వచ్చి మాట్లాడండి కానీ, కోర్టును తప్పు ద్రోవ పట్టిస్తూ అనవసరంగా ఇక్కడికి వచ్చి లా అండ్ ఆర్డర్ ఇష్యూ చేసేందుకు ప్రయత్నాలు చేయరాదని హెచ్చరించారు.

# విద్యా వికాస్ ట్రస్ట్ కు చెందిన 33 ఎకరాల భూమికి నిజమైన ఓనర్లము మేమే

తాండూర్ సెప్టెంబర్ 8 జనవాహిణి :- తాండూరు విద్యా వికాస్ ట్రస్ట్ కు చెందిన 33 ఎకరాల భూమికి నిజమైన ఓనర్లము మేమే అని కొందరు అక్రమార్కులు భూ విషయంలో పక్కదోవ పట్టిస్తున్నారని ట్రస్ట్ చైర్మన్ శశి ప్రభమాణిక్ రావు,బిజెపి నాయకులు డైరెక్టర్ లక్ష్మారెడ్డి, రామకృష్ణ, రఘు పేర్కొన్నారు. శుక్రవారం మాజీ మంత్రివర్యులు మాణిక్ రావు వర్ధంతి వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు వచ్చిన మాణిక్ రావు సతీమణి శశి ప్రభ డైరెక్టర్లు పట్టణంలో పీపుల్ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న మాణిక్ రావు సమాధి వద్దకు వెళ్లేందుకు బయలుదేరారు.సమాధి వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించగా ప్రహరీ గోడకు తాళాలు వేసి ఉండడంతో డైరెక్టర్లు సమాధి వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించారు దీంతో స్థలం నాదే అంటూ నయీం ఖాన్ అనే వ్యక్తి వారిని అడ్డగించారు. దీంతో డైరెక్టర్లకు మధ్య నయీమ్ ఖాన్ మధ్య మాటల యుద్ధం నెలకొంది గమనించిన పోలీసులు ఇరువురుని అక్కడినుండి పంపించారు. అయినా డైరెక్టర్లు చైర్మన్ శశి ప్రభ సమాధి వద్దకు వెళ్లి మాజీ మంత్రి మాణిక్యరావు చిత్రపటాన్ని పెట్టి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ డైరెక్టర్లు



మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం ఈ ప్రాంత ప్రజల విద్యార్థుల కోసం విద్యా వికాస్ ట్రస్టు ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇది ఒక ప్రైవేటు సంస్థ అని ఇందుకు సంబంధించిన 33 ఎకరాల భూమి ఉందని అన్నారు ఈ భూమి ట్రస్ట్ కి చెందినది, భూమి సర్వహక్కులు విద్యావికా ట్రస్ట్ వాళ్ళదే పని జిల్లా కోర్టు కూడా తీర్పు ఇవ్వడం జరిగిందని అన్నారు కొందరు అక్రమార్కులు థర్డ్ పార్టీ అంటూ భూమి నాది అనే తెలపడం అవివేకం అని అన్నారు. ప్రజలు ఇట్టి భూమిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని దానికోసం న్యాయం స్థానంలో కూడా పోరాడుతూనే ఉన్నామని అన్నారు ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి మీ భూమిని మీరు కాపాడుకోవాల్సిందిగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యా వికాస్ ట్రస్ట్ చైర్మన్ శశి ప్రభ, డైరెక్టర్లు లక్ష్మారెడ్డి రామకృష్ణ,రఘు, మరియు అభిమానులు నగేష్, మూజీబ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగ మాణిక్ రావ్ వర్ధంతి వేడుకలు

- విగ్రహనికి పూలమాలలు వేసి ఘన నివాళులు
-తాండూరు ప్రజల మదిలో నిలిచిన
-నాయకుడు మాణిక్ రావు మహారాజ్







తాండూరు సెప్టెంబర్ 8 జనవాహిణి :- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చురుకైన పాత్ర పోషించిన దివంగత నేత మాజీ మంత్రి మాణిక్ రావు 7వ వర్ధంతిని పురష్కరించుకుని టిపిసిసి అధ్యక్షుడు రమేష్ మహారాజ్ తో పాటు ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని మాణిక్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సాయిపూర్ లో గల తులసి గార్డెన్ లో ఏర్పాటు చేసిన మాణిక్ రావు 7వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజు గౌడ్, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కరణం పురుషోత్తం రావు, పలు రాజకీయ పార్టీలు,కుల సంఘాల ప్రతినిధులు , కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు, అభిమానులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు నేతలు,అభిమానులు మాట్లాడుతూ
రాష్ట్ర రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించిన మాణిక్ రావు భారత మాజీ ప్రధాని దివంగత నేత పీవీ నర్సింహారావు, జలగం వెంగళరావు, మర్రి చెన్నారెడ్డిల మంత్రి వర్గంలో వివిధ శాఖలకు ప్రాతినిధ్యం వహించారని చెప్పారు.అలాగే తొలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ కీలకంగా పాత్ర పోషించారన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, పెద్దేముల్ జడ్పిటిసి ధారాసింగ్, రాకేష్ మహారాజ్,జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ కట్ట మైసమ్మ విగ్రహ పున ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమం.

తాండూర్ సెప్టెంబర్ 8 జనవాహిణి :- తాండూరు పట్టణంలో వెలిసిన శ్రీ కట్ట మైసమ్మ విగ్రహ పున ప్రతిష్ట మహొత్సవం కార్యక్రమం అంగరంగా వైభవంగా కొనసాగింది.వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం పాత కుంట ఆదర్శనగర్ లో వెలసిన శ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహం పున ప్రతిష్ట ఆలయ ప్రధానార్చకులు శివశ్రీ జంగం చంద్రకాంత్ స్వామి వైదిక అలంకరణ విభూషితరత్న మరియు వారి శిష్య బృందము ఆధ్వర్యంలొ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమంలో భాగంగా ఉదయం పట్టణంలోని శ్రీలక్ష్మి థియేటర్ సమీపంలోని శ్రీ తుల్జా భవాని మాత దేవాలయం నుండి అమ్మవారి విగ్రహం ఊరేగింపు కార్యక్రమం శ్రీ కట్టమైసమ్మ అమ్మవారి దేవాలయం వరకు పోతురాజు విన్యాసాలు ఆటపాట లతో కనుల పండుగగా జరిగింది.ఈ ఊరేగింపు కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ చైర్మన్ విటల్ నాయక్ తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు. దేవాలయంలో శ్రీ కట్ట మైసమ్మ విగ్రహం కలశం సింహం నాగులు బలిపీఠం 25 కేజీల గంట విరాళాల



దాతలు నరేష్ గోనిలకంఠం రాములు సంధ్య భార్గవి లక్ష్మి సుధాకర్ అంజిలయ్య గిర్జాపురం మైక్ సెట్ దాత గౌతమ్ కుమార్ పాల్గొన్నారు.విగ్రహ ప్రతిష్టాపన ఏర్పాటు కార్యక్రమాలు 8,9,10 మూడు రోజులపాటు జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు .ప్రతిష్టాపన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయం లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిం చారు. అదేవిధంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.కావున పట్టణ భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు వర్త్యవిట్టల్ నాయక్ (మార్కెట్ కమిటి చైర్మన్)అధ్యక్షులు జె. సుధాకర్ ఉపాధ్యక్షులు కె.వేణుగోపాల్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ (మెకానిక్) ,కార్యదర్శి కె.కృష్ణ,కోశాధికారి,రాముల,ముఖ్య సలహాదారులు నల్ల పాపయ్య,ఎగ్జిక్యూటీవ్ మెంబర్స్, పట్నం రమేష్ - శ్రీ యం.రాజేష్, కె.నర్సింలు, బెజ్జురమేష్ అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు తాండూరులో మంత్రి పర్యటన

అన్ని ఏర్పాట్లు చేయండి - జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 8 జనవాహిణి ప్రతినిధి :- ఈనెల 9న (శనివారం)రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు మరియు గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి వికారాబాద్ జిల్లాలో పర్యటన సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.

పంచాయతీరాజ్ శాఖలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్న 309 మంది కార్యదర్శులకు రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు అందజేయనున్నట్లు అలాగే పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో వికారాబాద్ మరియు తాండూర్ లో సబ్ డివిజన్ కార్యాలయాలను మంత్రిప్రారంభించనున్నారని కలెక్టర్ తెలియజేశారు. అధికారులు తగు ఏర్పాట్లుచేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.

## అర్హులైన వారంద రు ఓటరుగా నమోదు కావాలి

ఓటు హక్కు పై విద్యార్థులకు అవగాహన

జిల్లా సహాయ ట్రై ని కలెక్టర్ నారాయణ అమిత్




వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 9 జనవాహిణి ప్రతినిధి :- 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని సహాయ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు.స్వీప్ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల,సిద్ధార్థ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ మరియు డిగ్రీ విద్యార్థులకు ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ఎన్నికలలో యువతీ యువకులు ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా,నిర్భయంగా మనకు పాలించే మంచి నాయకున్ని ఓటు వేసి ఎన్నుకునాలని ఆయన సూచించారు.రాబోవు శాసనసభ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటింగులో పాల్గొని తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్వీప్ ఆక్టివిటీ కోఆర్డినేటర్ కోటాజి,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శంకర్ నాయక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మల్లయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సూరేశ్వర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ న్యాయమూర్తి సుదర్శన్



వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 9 జనవాహిణి ప్రతినిధి :- సెప్టెంబర్ 9, 2023 తేదీన జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో లో జాతీయ లోక్అదాలత్,నిర్వహించడం జరుగుతున్నది.వికారాబాద్ జిల్లా లోని నియోజకవర్గలలో అన్ని కోర్టు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుంది అని,కావున రాజీపడదగ్గ కేసులు ఉన్నవారు తమ కేసులను పరిష్కరించకొవ్వాచ్చు ఇందులో క్రిమినల్ కేసులలో,కక్షిదారులు వారి కేసులను రాజీ చేసుకోవాలి అనుకునే వాళ్ళుఅలాగే సివిల్ అనగా భూముల కేసులు,కుటుంబ తగాదా కేసులు కూడా రాజీ పడవచ్చురాజమార్గముద్వారారాజిచేసుకోవాలనుకున్న వారు జాతీయ న్యాయసేవ ఆధ్వర్యంలో లో నిర్వహిస్తున్న లోకదాలత్ లో రాజికుదుర్చుకునే అవకాశము ఉన్నదని,జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ,చేర్మేన్ న్యాయమూర్తి కె. సుదర్శన్ తెలిపారు

# దక్షిణాఫ్రికాతో ఐదు వన్డేల సిరీస్‌లో ఆస్ట్రేలియా శుభారంభం





దక్షిణాఫ్రికాతో ఐదు వన్డేల సిరీస్‌లో ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. బ్లూమ్‌ఫోంటైన్ వేదికగా ప్రోటీస్‌తో జరిగిన తొలి వన్డేలో 3 వికెట్ల తేడాతో ఆసీస్ విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 49 ఓవర్లలో 222 పరుగులకు ఆలౌటైంది. సౌతాఫ్రికా బ్యాటర్లలో కెప్టెన్ టెంబా బావుమా(114) పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అతడితో పాటు మార్కో జానెసన్(32) పరుగులతో రాణించాడు. ఆసీస్ బౌలర్లో హాజిల్ వుడ్ మూడు వికెట్లు పడగొట్టగా..స్టోయినిస్ రెండు, అబాట్, అగర్, జంపా, గ్రీన్ తలా వికెట్ సాధించారు. కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చి.. 223 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆసీస్ 74 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాలో పడింది. ఈ సమయంలో క్రీజులోకి కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన మార్నస్ లూబుషేన్(93 బంతుల్లో 80 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును గెలిపించాడు. తొలుత తుది జట్టులో లబుషేన్‌కు చోటు దక్కలేదు. కానీ కామెరూన్ గ్రీన్ తలకు గాయం కావడంతో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా ఆడే అవకాశం మార్నస్‌కు వచ్చింది. దీంతో తనకు వచ్చిన అవకాశాన్ని లబుషేన్ సద్వినియోగపరుచుకున్నాడు. అతడితో పాటు అస్టన్ అగర్(44) అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. 80 పరుగులతో అదరగొట్టిన లబుషేన్‌కు మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు లభించింది. ఇక ప్రోటీస్ బౌలర్లలో గెరాల్డ్ కోయెట్జీ, రబాడ చెరో రెండు వికెట్లు సాధించగా.. ఎంగిడి, మహారాజ్, జానెసన్ తలా వికెట్ పడగొట్టారు. ఇరు జట్ల మధ్య రెండో వన్డే సెప్టెంబర్ 9న ఇదే వేదికగా జరగనుంది.

## సూర్యను ఎంపిక చేయడం సరైన నిర్ణయమే

వన్డే ప్రపంచకప్-2023కు బీసీసీఐ ప్రకటించిన భారత జట్టుపై భిన్నభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. వన్డేల్లో వరుసగా విఫలమవుతున్న సూర్యకుమార్ యాదవ్‌కు బదులుగా సంజూ శాంసన్‌ను ఎంపిక చేసి ఉంటే బాగుండేదని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. టీ20ల్లో నెం1 బ్యాటర్‌గా ఉన్న సూర్యకుమార్.. వన్డేల్లో మాత్రం తన మార్క్‌ను చూపించడంలో విఫలమవుత న్నాడు. ఈ క్రమంలో సూర్యకుమార్‌కు భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ మద్దతుగా నిలిచాడు. ఐదు, ఆరు స్థానాల్లో బ్యాటింగ్‌కు వచ్చే విధ్వంసం సృష్టించే సత్తా సూర్యకు ఉందని భజ్జీ అభిప్రాయపడ్డాడు.సంజూ శాంసన్‌కు బదులుగా సూర్యను ఎంపిక చేయడం సరైన నిర్ణయమే. సూర్య పూర్తి స్థాయి ఆటగాడు. మిడిలార్డర్‌లో అద్భుతంగా ఆడగలడు. సంజూ కంటే సూర్య చాలా బెటర్. ప్రస్తుతం మిడిలార్డర్‌లో సంజూ పెద్దగా రాణించలేకపోతున్నాడు. సూర్య కంటే శాంసనే ఎక్కువ రిస్కీ షాట్లు ఆడుతాడు. సూర్య టీ20ల్లో ఏమి చేశాడో మనకు తెలుసు. అదే వన్డే ఫార్మాట్‌లో కూడా చేయగలడు. అతడు 35 ఓవర్‌లో బ్యాటింగ్ వస్తే ఫీల్డ్‌లో గ్యాప్‌లను చూసి ఆడగలడు. అ విధంగా ఆడడంలో సూర్య కంటే మించిన వారు ఎవరూ లేరు. మ్యాచ్ స్వరూపాన్ని మార్చుడానికి సూర్యకు కేవలం 30 బంతులు చాలు అని స్టార్‌స్పోర్ట్స్ ఏర్పాటు చేసిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో హర్భజన్ పేర్కొన్నాడు. కాగా వన్డేల్లో సూర్యకుమార్ యాదవ్ గణంకాలు మాత్రం పేలవంగా ఉన్నాయి.



ఇప్పటివరకు 26 వన్డేలు ఆడిన సూర్యకుమార్.. 24.33 సగటుతో 511 పరుగులు మాత్రమే చేశాడు. ప్రపంచ కప్‌కు భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభమన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్.

## ట్రంప్‌తో కలిసి గోల్ఫ్ ఆడిన ఎంఎస్ ధోనీ



ధోనీ. ఈ పేరు వింటే క్రికెట్ ఫ్యాన్స్‌కు పునకాలు వచ్చేస్తాయి. ధోనీ స్టేడియంలో అడుగుపెట్టాడంటే చాలు.. ఆయన ఆ స్టేడియం నుంచి వెళ్లిపోయేవరకు మొత్తం అభిమానుల అరుపులు, కేకలే వినబడతాయి. అలాగే ధోనీ ఆటకి ఓ వైపు అభిమాలు ఉంటే.. ఆయన చూపించే మానవత్వం, సింప్లిసిటీకి కూడా అభిమానులు ఉన్నారు. అందుకే ధోనీకి దేశవ్యాప్తంగా మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఇక ఐపీఎల్ మ్యాచ్‌లు జరగేటప్పుడు చాలా మంది చైన్నై సూపర్ కింగ్స్ జట్టు ఆటని చూసేందుకు ఆసక్తి చూపుతారు. ఎందుకంటే దానికి ధోనియే సారథ్యం వహిస్తాడు కాబట్టి. కేవలం ధోనీ ఆటనే చూసేందుకు టీవీలో, ఫోన్లలో క్రికెట్ చూసే వాళ్లు కూడా ఎంతోమంది ఉన్నారు. ముఖ్యంగా ఫీల్డింగ్‌లో ఉన్నప్పుడు వికెట్ కీపింగ్ చేసే ధోని.. సెకన్ల వ్యవధిలోనే ప్రత్యర్థులను ఔట్ చేస్తాడు. వాస్తవానికి ఇలా ఏ వికెట్ కీపర్ కూడా చేయలేదు. అది ధోనికి ఉన్న ప్రత్యేకత. ఇక వివరాల్లోకి వెళ్తే ఇండియా తరపున ఆడేటప్పుడు ఎప్పుడూ కూడా బిజీగా గడిపే మాజీ కెప్టెన్ ధోనీ.. ఇటీవలే రిటైర్మెంట్ ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఆయన రిటైర్మెంట్ ఇచ్చాక ఇప్పుడు సరదాగా తన జీవితాన్ని గడుపుతున్నాడు. ముఖ్యంగా కుటుంబ సభ్యులు, స్నేహితులతో గడిపేందుకు ఎక్కువగా సమయాన్ని కేటాయిస్తున్నాడు. అలాగే 2023లో చైన్నై సూపర్ కింగ్స్‌ను విజేతగా నిలిపిన మహేంద్ర సింగ్ ధోనీ.. ఆ తర్వాత కొన్ని రోజు పాటుగా రాంఛీ విధుల్లో చక్కర్లు కొట్టాడు. ఆ తర్వాత చెన్నైలోని ప్రమోషన్స్‌లో భాగంగా కాస్త హంగామా చేశారు. అయితే ఇప్పుడు మాత్రం ప్రపంచవ్యాప్తంగా పర్యటిస్తూ ఎంజాయ్ చేస్తున్నాడు. అయితే ధోనీ ఇటీవల యూఎస్ ఓపెన్ 2023 మ్యాచ్‌లో కనిపించిన విషయం తెలిసిందే. అభిమానుల మధ్యలోనే కూర్చోని టెన్నిస్ మ్యాచ్‌ను చూస్తూ ఎంజాయ్ చేశాడు. అయితే ప్రస్తుతం అమెరికాలో ఉన్న ధోనీ.. ఆ దేశ మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో కలిసి గోల్ఫ్ ఆడాడు. ట్రంప్ ఆహ్వానం మేరకు అతడిని కలిసేందుకు వెళ్లిన మహీ.. సరదగా ఆయనతో కలిసి గోల్ఫ్ ఆడాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడయో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. వాస్తవానికి ధోనీ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆటడం మానేసినప్పటికీ కూడా.. ప్రపంచంలో అత్యంత ప్రజాదారణ పొందినటువంటి క్రికెటర్లలో ఒకడిగా నిలిచాడు. రైల్వే స్టేషన్‌లో టిక్కెట్ కలెక్టర్‌గా పనిచేసిన ధోనీ.. తక్కువ కాలంలోనే ప్రపంచంలో అత్యుత్తమ కెప్టెన్‌గా ఎదిగిపోయాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2007, అలాగే 2011లో జరగిన ఐసీసీ వన్డే ప్రపంచ కప్.. అలాగే 2013లో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని టీమ్ ఇండియాకు అందించాడు. 2020 ఆగస్టు 15న అతడు అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. అయితే ఈసారి 2024లో కూడా ఐపీఎల్‌లో చెన్నై జట్టుకు సార్థత్యం వహించేదుకు సిద్ధంగా ఉన్నాడు.

## ప్రపంచ కప్ 2023 కోసం అంపైర్ల ప్రకటన

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రపంచ కప్ 2023 కోసం అంపైర్లను ప్రకటించింది. ప్రస్తుతానికి లీగ్ దశ మ్యాచ్‌లకు మాత్రమే అధికారిక ప్రకటన వెలువడింది.
సెమీ-ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌ల గురించి తర్వాత ప్రకటిస్తారు. ప్రపంచ కప్ 2023 అక్టోబర్ 5 నుంచి ప్రారంభం కానుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్, చివరిసారి ఫైనలిస్ట్ న్యూజిలాండ్ మధ్య అహ్మదాబాద్‌లో తొలి మ్యాచ్ జరగనుంది. తొలి సెమీఫైనల్ మ్యాచ్ ముంబైలో, రెండో సెమీఫైనల్ కోల్‌కతాలో, ఫైనల్ మ్యాచ్ నవంబర్ 19న అహ్మదాబాద్‌లో జరగనుంది. అక్టోబర్ 14న అహ్మదాబాద్‌లో భారత్, పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజీ మ్యాచ్ జరగనుంది.ప్రపంచ కప్ 2023 కోసం మ్యాచ్ అంపైర్లు వీరే..16 మంది అంపైర్లు, నలుగురు మ్యాచ్ రిఫరీలను ఐసీసీ ప్రకటించింది. క్రిస్ గాఫ్నీ (న్యూజిలాండ్), కుమార్ ధర్మసేన (శ్రీలంక), మరైస్ ఎరాస్మస్ (దక్షిణాఫ్రికా), మైఖేల్ గోఫ్ (ఇంగ్లండ్), నితిన్



మీనన్ (భారత్), పాల్ రీఫిల్ (ఆస్ట్రేలియా), రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్ (ఇంగ్లండ్), రిచర్డ్ కెటిల్‌బరో (ఇంగ్లండ్), రాడ్ టక్కర్ (ఆస్ట్రేలియా), జో విల్సన్ (వెస్టిండీస్), అహ్సాన్ రజా (పాకిస్థాన్), అడ్రియన్ హెూల్డ్‌స్టాక్ (దక్షిణాఫ్రికా) ఈ లిస్టులో ఉన్నారు.ఇది కాకుండా నలుగురు అంపైర్లు %×జజ% ఎమర్జింగ్ అంపైర్ ప్యానెల్‌తో సంబంధం కలిగి ఉన్నారు. ఇందులో షరాఫుద్దౌలా ఇబ్నే షాహిద్ (బంగ్లాదేశ్), పాల్ విల్సన్ (ఆస్ట్రేలియా), అలెక్స్ వార్ఫ్ (ఇంగ్లండ్), క్రిస్ బ్రౌన్ (న్యూజిలాండ్) ఉన్నారు. ఇక మ్యాచ్ రిఫరీ గురించి మాట్లాడితే, ఇందులో జెఫ్ క్రో (న్యూజిలాండ్), ఆండీ పైక్రాఫ్ట్ (జింబాబ్వే), రిచీ రిచర్డ్‌సన్ (వెస్టిండీస్), జవగల్ శ్రీనాథ్ (భారతదేశం) ఉన్నారు. ఈ నలుగురూ మాజీ అంతర్జాతీయ క్రికెటర్లే.
ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ల మధ్య తొలి మ్యాచ్‌కు అధికారులను కూడా ప్రకటించారు. ఫీల్డ్ అంపైర్లుగా నితిన్ మీనన్, కుమార్ ధర్మసేన వ్యవహరిస్తారు. టీవీ అంపైర్‌గా పాల్ విల్సన్, నాలుగో అంపైర్‌గా షరాఫుద్దౌలా ఇబ్నే వ్యవహరిస్తారు. ఆండీ పైక్రాఫ్ట్ మ్యాచ్ రిఫరీగా వ్యవహరిస్తారు.ప్రపంచకప్‌నకు మరో 27 రోజులు మిగిలి ఉంది. అందుకే ప్రస్తుతం అన్ని జట్లు తమ సన్నాహాల్లో బిజీగా ఉన్నాయి.